# ప్రజా తపన

prajathapana.com

News that matters




ప్రకృతి నుండి అన్నింటినీ పొందాలని అనుకుంటాం, కానీ ప్రకృతి మన సర్వస్వాన్ని సంగ్రహించి, శక్తిని పూర్తిగా హరించి పక్కన పారేస్తుందని చివరికి తెలుస్తుంది.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 42 ఆదివారం 26 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# మూడో ఏడాది వైయస్ఆర్ ఆసరా

**ఏలూరు :**

తమది మహిళా పక్షపాతి ప్రభుత్వమని సీఎం జగన్ అన్నారు. అలాగే రాష్ట్రంలోని పొదుపు సంఘాలు దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలిచాయని ప్రశంసలు కురిపించారు. 'వైఎస్సార్ ఆసరా మూడో విడతలో భాగంగా రూ.6,419.89 కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ అవుతాయి. ఈ పథకంలో ఎక్కడా లంచాలు ఉండవు, వివక్ష ఉండదు. ఈ మొత్తాన్ని ఎలా ఖర్చుచేసుకోవాలన్నదీ మీ అభిమతానికే విడిచి పెట్టాను. స్వయం ఉపాధి పొందాలనుకుంటే.. ప్రభుత్వం పరంగా అండదండలు ఉంటాయి. అక్షరాల రూ.19,178 కోట్లు ఒక్క ఆసరా కార్యక్రమం కింద ఇచ్చాం. మహిళలకు తోడ్పాటు ఇస్తూ, సలహాలు ఇస్తూ.. అన్నగా ప్రభుత్వం నిలబడుతుంది. అక్కా చెల్లెమ్మలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించేందుకు సీఎం జగన్ రాష్ట్ర ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పథకం 'వైఎస్సార్ ఆసరా'. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే వేల కోట్ల రూపాలయను మహిళల ఖాతాల్లోకి జమ చేసిన జగన్ సర్కార్ మూడో విడత నిధులు విడుదల చేసింది. ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన బహిరంగ కార్యక్రమంలో బటన్ నొక్కి రూ.6,419.89 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేశారు. అనంతరం మాట్లాడిన జగన్ ..ఆసరా, చేయూత, సున్నా వడ్డీ ద్వారా అనేక




కార్యక్రమాలను క్రోడీకరించామన్నారు. ఈ నిధులతో 9 లక్షల మందికిపైగా నా అక్క చెల్లెమ్మలు రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్నారు. రూ.4355 కోట్లను బ్యాంకుల ద్వారా వారికి అనుసంధానం చేశాం. తద్వారా వారి కుటుంబాలకు వారు అండగా నిలబడుతున్నారని అన్నారు. గతంలో పొదుపు సంఘాలకు సంబంధించిన సగటున వారికి వచ్చే బ్యాంకుల రుణాలు రూ.14వేల కోట్లు కాగా, ఇవాళ బ్యాంకుల ద్వారా ఏటా రూ.30 వేల కోట్లు సగటున అందుతున్నాయి. 99.55 శాతం రుణాలను పొదుపు సంఘాలు చెల్లిస్తున్నాయి. తద్వారా దేశానికి రోల్‌మోడల్‌గా ఏపీ పొందుపు సంఘాలు నిలుస్తున్నాయి. బ్యాంకులతో మాట్లాడి వడ్డీ శాతాలను తగ్గించాం.


(మిగతా 2లో)


# సైకిల్ కు కలిసొస్తున్న కాలం

**విజయవాడ:**

వైఎస్ఆర్‌సీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేల్ని సస్పెండ్ చేశారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని గుర్తించడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. అసలు తమకు తిరుగే లేదనుకుంటున్న వైఎస్ఆర్‌సీపీకి చివరికి ఓ ఎమ్మెల్సీ స్థానంలో ఓడిపోయి తమ ఎమ్మెల్యేల్ని సస్పెండ్ చేసుకోవాల్సి రావడం అనూహ్యమే. 2019 నుంచి మొన్నటి వరకూ రాష్ట్రంలో ఫ్యాన్ గాలి బలంగా వీచింది. ఇప్పుడు స్లో అయి... ఫ్యాన్ రివర్స్ తిరగడం స్టార్ట్ అయింది. మొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు, నిన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో కథ అడ్డం తిరిగినట్లయింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలవడం వైసీపీకి షాక్ లాంటిదే. మొత్తంగాఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. టీడీపీ అసుల పోటీ పెడుతుందని కూడా ఎవరూ అనుకోలేదు. సీఎం జగన్ తమ పార్టీ తరపున ఏడుగురు అభ్యర్థుల్ని ప్రకటించారు.


(మిగతా 2లో)


# దేశంలో కొత్తగా 1590 కరోనా కేసులు

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**



దేశంలో కరోనా కేసులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొంతకాలంగా రోజువారీ కేసులు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో కొత్తగా 1590 మందికి పాజిటివ్ వచ్చింది. గత 146 రోజుల్లో ఒకే రోజు ఇంత పెద్దసంఖ్యలో కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. తాజాగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,02,257కు చేరింది. కాగా, గత 24 గంటల్లో


(మిగతా 2లో)


# కర్ణాటక కాంగ్రెస్ తొలి జాబితా

**బెంగళూరు:**

మేలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు 124 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించింది. 'రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల కమిటీ ఖరారు చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల మొదటి జాబితా ఇదే' అంటూ పార్టీ అభ్యర్థుల జాబితాను ట్విటర్‌లో షేర్ చేసింది. తొలి జాబితాలో మాజీ ముఖ్యమంత్రి,ప్రతిపక్ష నేత సిద్ధ రామయ్య, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పేర్లు ఉన్నాయి. మాజీ సీఎం సొంత నియోజకవర్గమైన మైసూరులోని వరుణ అసెంబ్లీ స్థానం నుంచి, కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్‌ను కనకపుర నుంచి పోటీకి దింపాలని పార్టీ నిర్ణయించింది 'కర్ణాటక శాసనసభకు జరగనున్న ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పార్టీ ఎన్నికల కమిటీ 124 మందిని ఎంపిక చేసింది' అని ఏఐసీసీ పత్రికా ప్రకటన తెలిపింది. యెమకనమర్డి నుంచి కాంగ్రెస్ నేతలు సతీష్ జార్కిహోళి, బెల్గాం రూరల్ నుంచి లక్ష్మీ హెబ్బాల్కర్, చితాపూర్ నుంచి ప్రియాంక్ ఖర్గే, శివాజీనగర్ నుంచి రిజ్వాన్ అర్షద్, గాంధీనగర్ నుంచి దినేశ్ గుండూరావు, నరసింహరాజు నుంచి తన్వీర్ సైత్, చామ్‌రాజ్‌పేటనుంచి బీజీ జమీర్ అహ్మద్‌ఖాన్ జాబితాలో ఉన్నారు.

# చైనా జాతీయుడికి అదానీ కంపెనీల్లో పెట్టుబడులతో లింక్



**అదానీ కంపెనీల్లో ఎవరు పెట్టుబడి పెట్టారో చెప్పాలి**

**నా పై అనర్హత వేతుకు ఇదో కారణం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్**

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

అదానీ షెల్ కంపెనీలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అనర్హత వేటు తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు వచ్చిన ఆయన.. "అదానీ కంపెనీల్లో ఎవరు పెట్టుబడి పెట్టారో చెప్పాలి. అదానీ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన షెల్ కంపెనీలు డిఫెన్స్ సెక్టార్‌తో ముడిపడి ఉన్నాయి. ఒక చైనా జాతీయుడికి కూడా ఈ పెట్టుబడులతో లింక్ ఉంది. అందుకే ఆ పెట్టుబడుల వివరాలేంటో చెప్పాలని అడిగాను. ప్రజల్లోనే ఉంటాను.. భారత్ జోడో యాత్రలో ప్రజల్లోకి వెళ్లాను. నేను భారత దేశ ప్రజాస్వామ్యం కోసం పోరాడాను. పోరాడుతూనే ఉంటాను. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యక్తివే అయితే నాకు మాట్లాడే అవకాశం లేకుండా


(మిగతా 2లో)


# బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు




**అరకులోయ**

మండల కేంద్రంలో విద్యార్థులు ప్రజాసంఘాలు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ ఆందోళన నిరసన కార్యక్రమం చేపట్టారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ;రాజ్యాంగబద్ధంగా 5వ షెడ్యూల్లో ఆదివాసులకు కల్పించిన రిజర్వేషన్లు తూట్లు పొడుస్తూ జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ రాష్ట్ర క్యాబినెట్లో


(మిగతా 2లో)

# సేవలు సమాజానికి వెలుగులు



శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వారి సౌజన్యంతో, బాలయేసు డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కొటిపి పంచాయితీ లోని ఇస్లాంపురం గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీనాథ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులు చదువుతో పాటు సేవా విధానాలను తెలుసుకోవడానికి, వ్యక్తిత్వ వికాసానికి,నైతిక, మానవతా విలువలు పెంపొందించ డానికి తోడ్పడతాయని' 'అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ ఆదెప్ప "చదువుకునే పిల్లలు చేసే స్వచ్ఛత, పరిశుభ్రత లాంటి సేవలను గమనించి గామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సేవలతో సమాజంలో వెలుగులు నిండాలని" తెలిపారు.ఇందులో వార్డు సభ్యులు రవి మీరు చేసే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు. ప్రోగ్రాం అధికారి అశ్వత్థ నారాయణ వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల నివేదికను వివరించారు. ఇందులో అధ్యాపకులు వేణు, శివరామ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు రఘు, రమేష్, హరీష్ లు పాల్గొన్నారు.

# అలరించిన ఉగాది కవితలు




శోభ కృత్ నామ ఉగాది పండుగ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళన కు అధ్యక్షత వహించిన ఏటిగడ్డ అశ్వర్తనారాయణ మాట్లాడుతూ" కవులు సమాజాన్ని చైతన్య పరచే కవిత్వాలను రాయాలని" తెలిపారు. ముఖ్య అతిథి కవి, రచయిత సడ్ల పల్లె చిదంబర రెడ్డి " సామాన్యుల జీవితాలను ప్రతిబింబించే కవిత్వాలు రావాలని" ఆశించారు. జన విజ్ఞాన సభ్యులు డాక్టర్. రామమూర్తి, రామకృష్ణ లు " విజ్ఞానం, శాస్త్రీయత కలిగిన కవిత్వాలతోనే సమాజం ప్రగతి శీల దిశగా అడుగులు వేస్తుందని" పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొన్న14 మంది కవులు తమ కవితలతో అలరించారు.

# దేశంలో కొత్తగా 1590 కరోనా కేసులు

(మొదటిపేజీ తరువాయి)

ఆరుగురు మరణించారు. దీంతో ఇప్పటివరకు 5,30,824 మంది కరోనాకు బలయ్యారు. కొత్తగా మృతిచెందినవారిలో మహారాష్ట్రలో ముగ్గురు ఉండగా, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లో ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు.ఇక శుక్రవారం ఉదయం నుంచి శనివారం వరకు 910 మంది కోలుకున్నారు. మొత్తంగా 4,41,62,832 మంది మహమ్మారినుంచి బయటపడ్డారు. మరో 8601 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, రోజువారీ పాజిటివిటీ రేటు 1.33 శాతంగా ఉండగా, 0.02 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. 98.79 శాతం మంది కోలుకున్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 220.65 కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానం చేయడం దుర్మార్గం అన్నారు .అసెంబ్లీ సాక్షిగా రాజ్యాంగ పరిరక్షణ చేస్తామని గిరిజన హక్కులు చట్టాలు రిజర్వేషన్లకు భంగం కలగకుండా పరిపాలన చేస్తామని ప్రతిజ్ఞ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసుల రిజర్వేషన్లు తన రాజకీయ లబ్ధి కోసం ఆదివాసి బిడ్డలను బలి పశువు చేయడం సరైనది కాదన్నారు. ఆదివాసుల రిజర్వేషన్ తూట్లు పొడుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేస్తూ ఉంటే గిరిజన ప్రాంతం నుండి గిరిజనులు చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలు, ఎంపీలు కనీసం బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్పించే తీర్మానాన్ని వ్యతిరేకించకుండా ఆదివాసులకు ద్రోహం చేయడంపై ప్రజా సంఘ నాయకులు వివిధ పార్టీ నాయకులు విద్యార్థులు మండిపడుతున్నారు. పార్టీ పదవుల కోసం గిరిజనులకు అన్యాయం చేసే బోయ వాల్మీకి ఎస్టిలో చేర్పించే తీర్మానం స్పందించకపోవడం చాలా దుర్మార్గం గిరిజన సంస్కృతి సాంప్రదాయ కట్టుబట్లకు విరుద్ధంగా ఉన్న బోయ వాల్మీకి లను ఎస్టి రిజర్వేషన్లో చేర్పించాలని దుర్మార్గపు మైన రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను తక్షణమే ఉపసంహరించుకొని గిరిజన ప్రాంతంలో నూరు ఉపాధి కలిగించే జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి గిరిజన ప్రాంతంలో బ్యాక్ లాగ్ పోస్టులు, స్పెషల్ డిఎస్సి, జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటన చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారుబోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్పించే తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు తక్షణమే స్పందించి ఆదివాసుల రిజర్వేషన్ కాపాడాలని ఈ సందర్భంగా గిరిజన సంఘాలు రాజకీయ నాయకులు డిమాండ్ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు ఆదివాసి పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి చట్టూ మోహన్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి మాదల శ్రీరామ్, జనసేన నాయకులు దురియా సాయిబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు సమర్డి బాబురావు టిడిపి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు సమర్డి మొసియా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా జాతీయుడికి అదానీ కంపెనీల్లో పెట్టుబడులతో లింక్

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు చేస్తున్నావు? భారత ప్రజల ప్రజాస్వామిక గొంతు వినిపించేందుకు, కాపాడేందుకు నేనిక్కడ ఉన్నాను. నేను దేనికీ భయపడను.రాజకీయ పార్టీలకు ఇదివరకటిలా మీడియా సంస్థల నుంచి లభించిన మద్ధతు ఇప్పుడు లేదు. ఇది ఓబీసీల వ్యవహారం కాదు. ఇది మోదీ-అదానీల సంబంధానికి సంబంధించిన వ్యవహారం. దాన్నుంచి దృష్టి మళ్లించడం కోసం విదేశాల్లో నా వ్యాఖ్యల గురించి మాట్లాడతారు. అనర్హత అంశాన్ని తీసుకొస్తారు. ఇప్పుడు ఓబీసీ అంటున్నారు. నేను నిజం మాట్లాడతాను. మాట్లాడుతూనే ఉంటాను. నాపై అనర్హత వేటు వేసినా, జైల్లో పెట్టినా నాకు పెద్ద తేడా ఏమీ లేదు. అనర్హతలు లాంటివి నన్ను ఏమి చేయలేవు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. నా పోరాటాన్ని యథావిధిగా కొనసాగిస్తాను. మోదీకి ప్రశ్నిస్తూనే ఉంటాను. ఇది ఓబీసీ వ్యవహారం కాదు... మోదీ, ఆదానీ మధ్య ఉన్న బంధం పై ప్రశ్నిస్తున్నాను. రూ. 20 వేల కోట్లు ఎక్కడివి, ఎక్కడి నుంచి ఆదానీ షెల్ కంపెనీల్లోకి వచ్చాయో చెప్పాలి. ఈ దేశం నాకు ప్రేమ, ఆప్యాయత సహా అన్ని ఇచ్చింది.

# మహాభారత సహస్రాబ్ది ఉత్సవం

**ప్రజా తపన. మైసూరు**



మైసూరు లోని కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం మరియు, తెలుగు సమితి వారు సంయుక్తంగా మహాభారత సహస్రాబ్ది ఉత్సవం, పేరుతో విశ్వవిద్యాలయంలో వేడుకలు జరపబోతున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్. వి.ఎస్ అవధానులు సహస్రాబ్ది ఉత్సవాలు గురించి తెలియజేస్తారు. ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గారైన ఆచార్య శరణప్ప వీ.హల్సే వ్యవహరిస్తారు. విశ్వవిద్యాలయం రిజిస్టర్ గారైన ఆచార్య కే.ఎల్.ఎన్. మూర్తి ఈ కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు.

ఈ కార్యక్రమానికి ఆర్.ఐ.ఇ. ప్రిన్సిపల్ గారైన ఆచార్య వై. శ్రీకాంత్ గారు పాల్గొంటున్నారు, కార్యక్రమానికి స్వాగత పలుకులు కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు విభాగ అధిపతి ఆచార్య ఎం రామనాథ నాయుడు గారు పలుకుతున్నారు. శతాధిక గ్రంథకర్త ఆచార్య ఆర్వీఎస్ సుందరం గారు పాల్గొంటున్నారు,శారద కుమారి గారు, ఆర్.ఐ.ఇ. ఆచార్యులైన పి.హరినాథ్ గారు అలాగే తెలుగు సమితి పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇదే వేదిక మీద ఆర్. వి. ఎస్ అవధానులు గారికి తెలుగు కోయిల పురస్కారం కార్యక్రమ నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు. విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగం తరఫున జరుగుతున్న కార్యక్రమం కావడంతో తెలుగు శాఖ అధిపతి ఆచార్య ఎం. రామనాథ నాయుడు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమానికి ఏర్పాట్లు ఘనంగా చేయబోతున్నారు. తెలుగు వారందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుకుంటున్నారు.

# మూడో ఏడాది వైయస్ఆర్ ఆసరా

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా తగ్గించేలా బ్యాంకర్లమీద ఒత్తిడి తీసుకువస్తున్నాం. చంద్రబాబు వల్ల దెబ్బతిన్న పొదుపు సంఘాల ఉద్యమం.. మళ్లీ ఊపిరి పోసుకుంది. ఎన్‌పీఏలు, ఓవర్ డ్యూలు కేవలం 0.45శాతం మాత్రమే. ఇది గత ప్రభుత్వం హయాంలో 18.36శాతం. రుణాలు మాఫీచేస్తానని చంద్రబాబు గత ఎన్నికల్లో చెప్పారు. వారిని నిలువునా ముంచేశారు. 2016 అక్టోబరు నుంచి కూడా సున్నా వడ్డీరుణాల పథకాన్ని చంద్రబాబు నిలిపేశారు. రూ.3వేల కోట్ల వడ్డీలు, చక్రవడ్డీలు కట్టాల్సిన పరిస్థితి దాపరించింది. మేం అధికారంలోకి వచ్చాక తిరిగి సున్నావడ్డీ కిందరుణాలు వచ్చే పరిస్థితిని తీసుకు వచ్చాం. 2016 అక్టోబరులో నిలిచిపోయిన ఈ పథకాన్ని తీసుకొచ్చి రూ.3600 కోట్లు చెల్లించాం. చిక్కటి చిరునవ్వుతోనే ఇదంతా చేశాం. మహిళా పక్షపాత ప్రభుత్వం మనది అని అన్నారు. ఈ 45 నెలల కాలంలో మీ జగనన్న ప్రభుత్వం, మీ తమ్ముడి ప్రభుత్వం? మహిళా పక్షపాత ప్రభుత్వంగా అడుగులు ముందుకేసింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకూ రూ.2,25,330.76 కోట్లు అక్క చె÷-లలెమ్మలకు ఇచ్చాం. మహిళ వివక్షమీద పోరాటం చేస్తోంది ఈప్రభుత్వం. కోట్లమంది అక్కచె÷-లలెమ్మలు తమ అన్నకు రక్షా బంధనం కట్టిన ప్రభుత్వం మనది. ప్రతి రూపాయి అక్క చె÷-లలెమ్మలకు ఇవ్వాలి, కుటుంబాలు బాగుపడతాయని నమ్మిన ప్రభుత్వం ఇది. దేవాలయాల ఛైర్మన్, ఏంఎసీ.. ఇలా నామినేటెడ్ పదవుల్లో 50శాతం అక్కచె÷-లలెమ్మలకు ఇచ్చాం. అక్క చె÷-లలెమ్మలకు ఎలాంటి హానీ కలగకూడదనే ఉద్దేశంతో దిశ యాప్‌ను తీసుకు వచ్చాం. ఇందులో 1.17 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారు. 21 శతాబ్దపు ఆధునిక మహిళ మన రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి రావాలని తపనపడుతున్నానని సీఎం జగన్ పేర్కొన్నారు . కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సైకిల్ కు కలిసొస్తున్న కాలం

(మొదటిపేజీ తరువాయి)

బీఫామ్స్ ఇచ్చారు. అప్పుడు కూడా టీడీపీలో కదలిక లేదు. కానీ నామినేషన్లు ప్రారంభమయిన తర్వాత విజయవాడ మాజీ మేయర్, బీసీ నేత పంచుమర్తి అనూరాధను బరిలో నిలబెట్టాలని నిర్ణయించారు. అప్పటికీ చాలా మందికి నమ్మకం లేదు గెలుస్తారని. మామూలుగా అధికారికంగా ఉన్న లెక్కల ప్రకారం అయితే ఏడింటింలో ఒకటి టీడీపీకి రావాలి. కానీ నలుగురు ఎమ్మెల్యేలు ఫిరాయించడంతో ఆ చాన్స్ లేదు. కానీ వైసీపీలో మారిన పరిస్థితుల్ని చంద్రబాబు అనుకూలంగా మార్చుకున్నారు. ఇప్పటి వరకూ బహిరంగ అసంతృప్తి వ్యక్తం చేసిన వారు ధిక్కరించి ఓటేస్తారని అనుకున్నారు కానీ.. ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి వంటి వారు ధిక్కరిస్తారని అనుకోలేదు. చివరికి నష్టం జరిగిపోయింది. 23 23 అంటూ అవమానకరంగా మాట్లాడారు. కానీ ఇప్పుడు ఆ 23 తోనే దెబ్బకొట్టాం అంటూ టీడీపీ సంబరాలు చేసుకుంది. అయితే వైసీపీ వాదన మాత్రం విచిత్రంగా ఉంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల్లో మేం 100శాతం సాధించామని.. ఎమ్మెల్యే కోటాలో తాము 6 గెలిస్తే .. వాళ్లు గెలిచింది. మూడే అని కొంతమంది నాయకులు అంటున్నారు. టీవీ డిబేట్లలో మేం ఆరు గెలిస్తే వాళ్లు గెలిచింది ఒకటి అంటున్నారు. ఇలా మాట్లాడింది. మంత్రులు, ఎంపీలు. ఈ వాదన చూస్తే.. మామూలు జనాలకు కూడా మైండ్ పోతోంది. అంటే వాళ్ల ఎమ్మెల్యేల ఓట్లు కూడా వాళ్లు వేసుకోరా అనిపిస్తుంది. 150 మంది లో నలుగురే పోయారు.. మిగతా వాళ్లంతా మా వైపే అని చెబుతున్నారు. నిజానికి ఇది పూర్తిగా చేతులెత్తేసే వాదన. టీడీపీ నేతలు మాత్రం తమ అభ్యర్థి ఎక్కడ ఓడిపోయారో చెప్పాలంటున్నారు. స్థానిక సంస్థలు, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీ పోటీ చేయలేదు. మూడు గ్రాడ్యూయేట్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించారు. ఒక ఎమ్మెల్యే కోటా స్థానానికి అభ్యర్థిని పెట్టి విజయం సాధించారు. అంటే.. నలుగుర్ని నిలబెట్టి నలుగుర్నీ గెలిపించుకున్నారు.పార్టీ వ్యవహారాలను అన్నీ తానై చూసుకునే సజ్జల రామకృష్ణారెడ్డి డ్యామేజ్ కంట్రోల్ చేసుకునే ప్రయత్నం చేశారు కానీ.. కానీ పూర్తిగా కుదర్లేదు. ఈ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోబోమని సజ్జల చెప్పారు. కానీ రాజకీయాల్లో పండిపోయిన ఆయనకు నిజం ఏమిటో తెలుసు. క్యాడర్ మనోస్థైర్యం దెబ్బతినకుండా ఆయన అలా మాట్లాడి ఉండవచ్చు. టీడీపీ శ్రమ అయినా.. ప్రభుత్వ వ్యతిరేకత అయినా.. టీడీపీకి కచ్చితంగా జాక్ పాట్ అనుకోవచ్చు. వైసీపీ నేతలు రాజధాని అని చెబుతున్న చోట.. 14శాతానికి పైగా, వైసీపీకి ప్రాబల్యం తూర్పు రాయలసీమ లో 11శాతం ... పూర్తిగా వైసీపీ మయం అయిన పశ్చిమ రాయలసీమ హోరాహోరీలో గెలవడం ... ఇవన్నీ మామూలు బూస్టింగ్ కాదు. పైగా పశ్చిమ రాయలసీమ స్థానానికి జగన్ మోహనరెడ్డి సొంత ఊరు పులివెందుల నుంచి కాండిడేట్ ను పెట్టి మరీ గెలివడం సామాన్య విషయం కాదు. రాజకీయాల్లో ఫలితాన్ని డిసైడ్ చేసేది న్యూట్రల్ ఓటింగ్ . జనరల్ గా చదువుకున్న వాళ్లే న్యూట్రల్స్ ఉంటారు. లేదా యువత. 108 నియోజకవర్గాల్లో ఆరున్నరలక్షలకు పైగా చెల్లిన ఓట్లు ఉన్నాయి. రెండు పార్టీల మధ్య 8 శాతం ఓట్ల తేడా వచ్చింది. దీనిని ఓ సంకేతంలా తీసుకోకుండా ఉపాధ్యాయులు? తమ ఓటర్లు మాత్రమే తమకు వేసిన స్థానిక ఓట్లను కోటాను కలుపుకుని గెలిచేశాం అనుకుంటే రాజకీయగా తమను తాము మోసం చేసుకున్నట్లే. ఏడో స్థానం మాది కాదు.. అని ఇప్పుడు చెప్పే వైకాపా ఆ స్థానానికి పోటీ ఎందుకు పెట్టింది. టీడీపీ బలహీనంగా ఉంది.కాబట్టి ఆ సీట్ గెలిచేసుకోచ్చనుకుంది. టీడీపీ ఇంకా బలహీనంగా ఉందని ప్రూవ్ చేయాలనుకుంది. ఇక్కడ అర్థం కావలసింది.. బలహీనంగా ఉన్నోడిని కొట్టడం గొప్ప కాదు. కానీ బలహీనంగా ఉన్నాడు అనుకున్నవాడు తిరిగి కొడితే.. వాడు అసలైన బలవంతుడి కన్నా పెద్దగా కనిపిస్తాడు. ఇంత చిన్న లాజిక్ వైకాపా వ్యూహకర్తలు మర్చిపోయారు. చంద్రబాబు చాణక్యుడు.. ఏదైనా చేయగలడు.. అని ఇప్పటికే ఉన్న ఓ అభిప్రాయానికి పాదుచేసి నీళ్లు పోశారు. చంద్రబాబు వ్యూహం , చాణిక్యం ఇందులో ఎంతుందో తెలీదు.. వీళ్లు ముసలివాడు అంటూ వెక్కిరిస్తున్న ఆయనను ఇప్పుడు మళ్లీ బలోపేతం చేసినట్లయింది. పంచుమర్తి అనురాధ బలిపశువు చేస్తున్నారని ప్రచారం చేశారు. చివరికి అది బీసీని ఇలాంటి టాస్క్ లో పెట్టి గెలిపించాడు అని చెప్పుకునే అవకాశాన్ని జగన్ ఇచ్చారన్న అభిప్రాయంగా మారింది. అదే సమయంలో వైసీపీ ఏడో స్థానం కోసం ఇద్దరు బీసీలను పెట్టడం అందులో ఒకరు ఓడిపోవడం.. వైసీపీ ఎప్పుడూ చెప్పేలా..భగవంతుడి స్క్రిప్ట్ అన్నట్లు అయింది. అనూరాధ విజయవాడ వాసి కావడం? అమరావతి ఉద్యమానికి స్ట్రాంగ్ బేస్ పాయింట్ నుంచి ఇలాంటి సిచ్యువేషన్ లో గెలవడం టీడీపీకి ప్లస్ పాయింట్. బీసీలను జగన్ తన వైపు తిప్పుకున్నారని వైసీపీ ప్రచారం చేసుకుంటున్న వేళ .. టీడీపీ తన ట్రేడ్ మార్క్ బీసీతో హిట్ కొట్టడం .. ఇవన్నీ మామూలు కంటే కూడా ఎక్కువ బలాన్నిచ్చిన విషయాలు.ఎలక్షన్ ముందు ఇది కచ్చితంగా ప్రతిపక్షానికి తిరుగులేని బలాన్నిస్తుంది. జగన్ అంటే తిరుగులేదు .. మాటంటే శాసనం అనుకునే స్థాయి నుంచి క్యాంపులు పెట్టి, నిఘా పెట్టి మరీ రాజకీయం నడిపినా నలుగురు నుకాపాడుకోలేకపోయాడు అనే మాట పడటం మారిన రాజకీయానికి సంకేతం. అదే సమయంలో చంద్రబాబు తన క్యాంప్ నుంచి నలుగురుని లాగేస్తే.. నీ దగ్గర నుంచి నలుగురును తెస్తా అన్నఇమేజ్ పెంచుకోవడం వైసీపీకి ఇబ్బందికరమే. అన్నింటికంటే క్లియర్ గా చూడాల్సింది ఏంటంటే.. కేవలం 23మంది గెలిచి.. అందులో నలుగురు వెళ్లిపోయి. గంటా లాంటి వాళ్లు ఓ కాలు బయటపెట్టి.. బైబై చెబుతూ.. ఇంకొంతమంది లోపాయకారీగా వైఎస్సార్సీపీతో టచ్ లో ఉంటూ వెళ్లడానికి సిద్ధమవుతున్న దశలో.. స్థానిక ఎన్నికల్లో 90శాతం స్థానాల్లో వైసీపీ గెలిచి.. గ్రామస్థాయిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న దశలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు .. తెలుగుదేశానికి ఎక్కడలేని బలాన్ని తెచ్చింది. ఇప్పుడు గంటా లాంటి వాళ్లు లోపలకు వచ్చారు. ఆయనే అనురాధ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది. అటో ఇటో అన్నట్లున్న సీనియర్లు.. ఈ ఎన్నికల్లో యాక్టివ్ అయిపోయారు. పాత వాళ్లంతా మళ్లీ పనిచేయడం స్టార్ట్ చేశారు. అదే సమయంలో ఇంతమంది ఎమ్మెల్యేలు ఉండీ.. తమకు వ్యతిరేకంగా ఉంది ఎవరో తెలియని అయోమయంలో వైసీపీ పడిపోయింది. ఆనం, కోటంరెడ్డి బహిరంగంగా వైసీపీకి వ్యతిరేకం కాబట్టి వాళ్లిద్దరితో పాటు? మరో ఇద్దరు అని వైసీపీ ప్రచారం చేస్తోంది. ఇద్దరి పేర్లను లీక్ కూడా చేసింది. అయితే నిజంగా వాళ్లేనా. ఇప్పుడు బయటకొచ్చిన రెండు పేర్లకు సంబంధించిన వాళ్లకి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇచ్చే అవకాశం సున్నా. కాబట్టి వాళ్ల పేర్లు చెబితే నష్టం లేదు అని వాళ్ల పేర్లను బయటకు చెప్పి.. లోపల ఉన్న ఉడుకును కప్పెట్టే ప్రయత్నం చేస్తున్నారా.. అలా చేసుకుంటే.. ఉక్కపోత మరింత పెరిగినట్లే. ఈ దెబ్బ తర్వాత .. వైనాట్ 175 అనడానికి కాస్తంతా ఆలోచించాలి ఏమో..?

# టీడీపీ-జనసేన వ్యూహాలు

**విజయవాడ :**

ఏపీలో పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా ఉన్నాయి. అంచనాలు లేకుండానే ప్రధాన ప్రతిపక్షం టీడీపీ సంచలనం సృష్టిస్తోంది. ఎక్కడో ఉంటుందని అధికార పార్టీ చెప్పిన టీడీపీ? మొదటి వరుసలోకి వచ్చింది. అధికారపార్టీ దీనిని ఊహించలేదా? మొత్తం ఉత్తరాంధ్రను గుప్పెటపట్టిన వైసీపీ అక్కడ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో కూడిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలోనూ ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలతో కూడిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలోనూ టీడీపీ-వైసీపీ మధ్య హోరాహోరీ పోరు నడిచింది. తొమ్మిది జిల్లాలు? దాదాపు 15 పార్లమెంట్ నియోజకవర్గాలు? 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. కర్నూలు నుంచి ప్రకాశం జిల్లా వరకు టీడీపీకి ఉన్న ఎమ్మెల్యేలు ఏడుగురే. అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు, నెల్లూరు, కడప వైసీపీ స్వీప్ చేసింది. ఉత్తరాంధ్రలోని 35 నియోజకవర్గాల్లో టీడీపీకి ఉంది ఎంపీ ఒకరైతే? ఎమ్మెల్యేల బలం ఆరే. అటువంటి చోట్ల ఇప్పుడు ఈ ఫలితాలు ఎలా సాధ్యం అయ్యాయనేదానిపై చర్చ జరుగుతోంది. 2019 ఎన్నికల్లో టీడీపీ జనసేన విడివిడిగా పోటీ చేశాయి. ఈ జిల్లాల్లో జనసేనకు ఒక్కటంటే ఒక్క సీటు రాకపోగా? పవన్ కల్యాణ్ గాజువాకలో ఓడిపోయారు. కానీ ఈసారి ఈ పార్టీలు వ్యూహం మార్చాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని చెబుతున్న పవన్ కల్యాణ్ తన బలగాలను టీడీపీ వైపు మళ్లించారట. అందుకే టీడీపీ ఆధిక్యంలోకి వచ్చిందట. పవన్ కల్యాణ్ కోరుకుంటోంది ఇదే. బీజేపీతో పొత్తులో ఉన్నా? టీడీపీతో కలిస్తేనే జగన్ ను ఓడించడం సాధ్యం అవుతుందనేది పవన్ లెక్క. దీనికి బీజేపీ ససేమిరా అంటోంది. అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీ బరిలోఉన్నా? ఆ పార్టీకి మద్దతు ఇవ్వలేదు పవన్ కల్యాణ్. జనసేన-బీజేపీ కలయిక వల్ల ఒరిగేదీమీ లేకపోగా వైసీపీకి మేలు జరుగుతుందని పవన్ అంచనా వేశారట. అందుకే తమ పార్టీ వాళ్లకు వైసీపీని ఓడించాలని పిలుపు ఇచ్చారట. అది వర్కవుట్ కావడం వల్లే వైసీపీ వెనుకబడిందని లెక్కలు వేస్తున్నారు. జనసేన-టిడీపి కలిసి ఉంటే 2019 ఎన్నికల్లోనే గాజువాకలో పవన్ కల్యాణ్, విశాఖ ఎంపీ సీట్ లో టీడీపీ లేదా జనసేన గెలిచి ఉండేవని అప్పటి లెక్కలు చెబుతున్నాయి. ఈ కలయిక ఉండకూడదనే వైసీపీ కోరుకుంటోందని జనసేన భావిస్తోంది. మొన్న జరిగిన పార్టీ పదో ఆవిర్భావ సదస్సు చివరిలో ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. వైపీసీ కోరుకుంది జరగదు?. మీరేం కోరుకుంటున్నారో?. నేనూ అదే కోరుకుంటున్నాను అంటూ టీడీపీ-జనసేన కలయికపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు పవన్. జనసేన నేతలతోపాటు ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు కూడా జనసేన వల్లే టీడీపీ ఆధిక్యత సాధ్యం అయిందని బహిరంగంగానే చెబుతున్నారు. ఈ పార్టీల లెక్కల్లో ఎంత నిజం ఉందీ లేనిదీ. సాధారణ ఎన్నికల్లో చూస్తే కానీ అర్థం కాదు

# నేతల్లో అంతర్మథనం...

**విజయవాడ :**

నాలుగేళ్ల పాటు తిరుగులేని విజయాలు సాధిస్తూ వస్తున్న వైఎస్ఆర్‌సీపీకి వరుస ఎదురుదెబ్బలు తలుగుతున్నాయి. మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీల్లో పరాజయం గట్టి షాక్ ఇస్తే.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓ స్థానం కోల్పోవడం అదీ కూడా సొంత ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటం వైఎస్ఆర్‌సీపీ హైకమాండ్‌కు కోలుకోలేని షాక్ లాంటిదే. దీంతో వైఎస్ఆర్‌సీపీ వ్యూహకర్తల్లో అంతర్మథనం ప్రారంభమయింది. తప్పు ఎక్కడ జరుగుతోంది ? వ్యూహాలు ఎందుకు ఫెయిలవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాజకీయ వాతావరణ అధికార పార్టీకి నెగెటివ్‌గా మారే పరిస్థితి ప్రారంభం కావడం మరింత ఆందోళనకరం. అందుకే ముందు ఇంటిని చక్కదిద్దుకోవాలన్న సూచనలు ఆ పార్టీ నుంచి వస్తున్నాయి. ఏడు స్థానాల్లోనూ గెలుపొందడానికి అవసరమైన బలం ఉందని అధికారికంగా పార్టీలో చేరకపోయినా టీడీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు , ఒక జనసేన ఎమ్మెల్యేతో అన్ని స్థానాలు గెలువవచ్చని అనుకున్నారు. దానికి తగ్గట్లుగా గత వారం రోజులుగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకూడదన్న లక్ష్యంతో ఓటింగ్ ప్రాక్టీస్ చేయించారు. చివరికి ఉగాది పండుగ రోజు సాయంత్రం కల్లా అందరూ క్యాంపులకు చేరుకునే ఏర్పాట్లు చేశారు. అందర్నీ విజయవాడలోని హోటళ్లకు చేర్చి ఉదయమే ఓటింగ్‌కు తీసుకెళ్లారు. ఇంత పకడ్బందీగా చేసినా చివరికి ఇద్దరు క్రాస్ ఓటింగ్ చేయడంతో మొత్తం కృషి వృధా పోయింది. వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారని భావించిన ఎమ్మెల్యేల గురించి సీఎం జగన్ ముందుగానే ఆరా తీశారు. అలాంటి వారిని గుర్తించి ప్రత్యేకంగా మాట్లాడారు. వారి అసంతృప్తికి కారణాలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. కొంత మంది బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికంగా క్లిష్టంగా ఉన్నా బిల్లులు కూడా మంజూరు చేసినట్లుగా చెబుతున్నారు. అయితే అలాంటి వారెవరూ క్రాస్ ఓటింగ్ చేయలేదని చెబుతున్నారు. జగన్ ప్రత్యేకంగా పిలిచి బుజ్జగించినా క్రాస్ ఓటింగ్ చేయడం ఆ పార్ట క్యాడర్ ను ఇబ్బంది పెడుతోంది. ఇది పార్టీపై గ్రిప్ పోయిందన్న సంకేతాలను ప్రజల్లోకి పంపుతుందని ఆందోళన చెందుతున్నారు. వైసీపీ నుంచి టీడీపీకి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వారెవరో గుర్తించామని కానీ వెంటనే చర్యలు తీసుకోబోమని వైసీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. వెంటనే చర్యలు తీసుకోవడానికి ఇదేమీ ఉద్యోగం కాదని రాజకీయమని చెప్పుకొచ్చారు. తప్పు చేశారని తెలిసిన తర్వాత కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోలేనంత దుర్భర పరిస్థితికి వైసీపీ వెళ్లిపోవడం ఆ పార్టీ నేతల్ని కూడా ఆశ్చర్య పరుస్తోంది. మొత్తంగా నలుగురు ఎమ్మెల్యేలు టీడీపీకి ఓట్లు వేశారు. ఆ నలుగురిలో ఇద్దరు బహిరంగంగా పార్టీని ధిక్కరించారు. మరో ఇద్దరు ఎవరనేది తెలుసుకునే ఉంటారు. ఆ నలుగుర్ని సస్పెండ్ చేయడం లేదా.. పార్టీ నుంచి బహిష్కరించడం ఇంకా చెప్పాలంటే అనర్హతా వేటు వేసే అధికారం కూడా వైసీపీ చేతుల్లో ఉంది. ఆ నలుగుర్ని పార్టీ నుంచి బహిష్కరించినా వైసీపీకి పోయేదేమీ ఉండదు. కానీ ఏ చర్యలు తీసుకోలేనంత నిస్సహాయ స్థితికి వెళ్లిపోయామా అని క్యాడర్ అనుకుంటోంది. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న సమయంలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం అధికార పార్టీకి ఇబ్బందికరమే. ప్రజల్లో .. పార్టీ క్యాడర్ లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి చర్యలు చేపట్టకపోతే ఇబ్బంది అవుతుందని పార్టీ నేతలు హైకమాండ్‌కు సూచిస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా దిద్దుబాటు చర్యలు ప్రారంభించే అవకాశం ఉంది.

# మాజీ మంత్రి గంటా యూ టర్న్...

**విశాఖపట్టణం:**



అధికారం ఎక్కడ ఉంటే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అక్కడ ఉంటారనేది పొలిటికల్ సర్కిల్స్‌లో తరచూ వినిపించించే కామెంట్. రాజకీయ ప్రత్యర్థులకైతే ఇదో విమర్శనాస్త్రం కూడా. తన రాజకీయ ప్రయాణం.. ఎత్తుగడలపై ఎన్నో లీకులు.. మరెన్నో ప్రచారాలు పుట్టించుకుని తరచూ చర్చల్లో ఉండేలా జాగ్రత్త పడుతుంటారు. 20ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఉనికి ప్రశ్నార్థకమైన ప్రతీసారీ గంటా ప్రచారాలు పీక్స్ కు వెళుతాయని సొంత పార్టీలోని సీనియర్లే పబ్లిక్ గా కామెంట్స్ చేస్తారు. 2019 లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి గెలిచిన గంటా శ్రీనివాస్.. టీడీపీ కార్యక్రమాలతో ముదున్నరేళ్ల పాటు ఎటువంటి సంబంధం లేనట్టు వ్యవహరించారు. అసెంబ్లీ సమావేశాలకు మొక్కుబడిగానే వెళ్లి వస్తున్నారు. అధినాయకత్వంతో ఉన్న గ్యాప్ కారణంగా గంటాకు టీడీపీలో ప్రాధాన్యం బాగా తగ్గిందనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే ఈ మాజీ మంత్రి కదలికలు ఉండేవి. పార్టీ మారేందుకు గంటా సీరియస్ ప్రయత్నాలు కూడా చేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే గంటా అక్కడ వాలిపోతారనే ప్రచారంతో ప్రత్యర్థులు అలెర్ట్ అయ్యారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్.. వైసీపీ ముఖ్యనేత బహిరంగంగానే అభ్యంతరం వ్యక్తం చెయ్యడంతో బ్రేకులు పడ్డాయి. ఆ తర్వాత కూడా వైసీపీకి దగ్గరయ్యే ప్రయత్నాలు కొనసాగిస్తునే వచ్చారు. వైసీపీ ముఖ్యులతో చర్చలు జరిగినప్పటికీ ఆ ప్రయత్నం కొలిక్కి రాలేదు. ఆ తర్వాత జనసేనకు వెళ్లేందుకు గంటా రెడీ అయ్యారనే ప్రచారం జరిగింది. మెగా ఫ్యామిలితో ఉన్న సంబందాలు ఉపయోగించుకుని అక్కడ ఆశ్రయం పొందుతారనే వాదనలు వినిపించాయి. ఐతే., గంటా రూపంలో బలమైన నాయకుడు పార్టీలోకి రావడం వల్ల లాభ నష్టాలను జనసేన చర్చించుకుందట. విశాఖకు వచ్చిన పవన్ కళ్యాణ్ ను బీచ్ రోడ్ లోని ఓ హోటల్లో కలిశారనే పుకార్లు షికారు చేశాయి. వీటిని ఖండించిన గంటా.. ఆ తర్వాత వైసీపీలో చేరేందుకు ఆసక్తిని చూపించడం చర్చగా మారింది. ఇప్పుడు టీడీపీ, జనసేన పొత్తు అనివార్యమైతే తాను ఉన్న చోటే భవిష్యత్ బాగుంటుందనే అంచనాలు వేసుకున్నారట. పక్క చూపులు ఆపి టీడీపీలో యాక్టివ్ అయ్యే ప్రయత్నాలు ప్రారంభించారు.కొద్దిరోజులుగా టీడీపీ ఆఫీసుకు వస్తూ.. వెళ్తూ.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ సొంత పార్టీ నాయకులనే ఆశ్చర్య పరుస్తున్నారు గంటా. మొదటి నుంచి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడితో రాజకీయ విభేదాలు ఉన్నాయి. ఈ వైరం ఎలా సెట్ అవుతుందో కానీ.. టీడీపీ హైకమాండ్ దగ్గర వ్యూహకర్తగా నిరూపించుకునే తాపత్రయం గంటాలో ఎక్కువైందనేది హాట్ టాపిక్. ఇటీవల ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలో అదే జరిగిందని గంటా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లెక్చరర్ వేపాడ చిరంజీవి రావును 40రోజుల క్రితం తెరపైకి తీసుకొచ్చారు గంటా. ఉత్తరాంధ్రకు చెందిన ఓ ఎమ్మెల్సీ ద్వారా చంద్రబాబు దగ్గరకు పంపించారు. అప్పటికే మాజీ మంత్రి అయ్యన్న ప్రోత్సాహంతో గాడు చిన్నకుమారి లక్ష్మిని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె ప్రచారం, ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టారు. అయితే, చిరంజీవి రావైతే సామాజికంగా, ఆర్థికంగా, ఓటర్ల పరంగా బలమైన అభ్యర్థి అనే విషయం గంటానే హైకమాండ్ దగ్గరకు పరోక్షంగా చేర వేశారని టాక్. దీంతో మహిళా అభ్యర్థి ప్లేస్‌లో చిరంజీవి రావు వచ్చారు. అంతే.. టీడీపీ అభ్యర్థి తరపున ప్రచారం కూడా చేశారు.ఇప్పుడు తన వ్యూహం ఫలించడంతో ఆ క్రెడిట్ అంతా తనదే అనే కలర్ ఇచ్చే ప్రయత్నాల్లో గంటా ఉన్నారట. అర్ధరాత్రి కౌంటింగ్ సెంటర్ల దగ్గరకు వచ్చి అధికారపార్టీని విమర్శించారు. తాను టీడీపీకి నిఖార్సైన నేతనని చెప్పుకొనే ప్రయత్నం చేశారు. ఫలితం సానుకూలంగా మారిన వెంటనే ఇప్పుడు కొత్త విన్యాసాలు చేస్తున్నారు గంటా. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు అంశం తెరపైకి తెచ్చాక.. ముఖ్యమంత్రి నిర్ణయం స్వాగతిస్తున్నామని ప్రకటించి సొంత పార్టీనే ఇరుకున పెట్టారు గంటా. అప్పుడు పొగిడిన నోటితోనే ఇప్పుడు వైసీపీ తెగిడేశారు గంటా. తన వియ్యంకుడైన మాజీ మంత్రి నారాయణ రాజకీయంగా ఇబ్బంది పడుతున్నా.. పోలీసు కేసుల చట్రంలో ఇరుక్కుంటున్నా.. గంటా సైలెన్స్ వీడి.. కొత్త రాగం అందుకుంటున్నారు. మరి.. గంటానాదం చివరి వరకు ఇదే సౌండ్ చేస్తుందో లేదో చూడాలి.

# బీపీ మండల్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్తాం

**-బీసీల చైతన్యం కోసం మా పోరాటం కొనసాగిస్తాం**

**-బీపీ మండల్ జన్మస్థల సందర్శన మా అదృష్టంగా బావిస్తున్నా- పుట్ట మధూకర్**

**మంథని**



బీసీ సమాజహితం కోసం బీసీ కమిషన్ చైర్మన్‌గా బీపీ మండల్ చేసిన పోరాట స్ఫూర్తితోనే ముందుకెళ్తామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం బీహర్ రాష్ట్రంలోని పాట్నా అసెంబ్లీ, రాజ్‌భవన్ దగ్గర ఏర్పాటు చేసిన బీపీ మండల్ విగ్రహానికి పుట్ట మధు పూలమాల వేసి నివాళి అర్పించి, బీపీ మండల్ జన్మస్థలమైన మురో గ్రామంలోని వారి ఇంటిని సందర్శించిన అనంతరం బీపీ మండల్ మనుమడు అనంద్ మండల్‌తో కలిసి బీపీ మండల్ సమాధిని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే బీపీ మండల్ పోరాటం, ఆయన ఆశయాలకు సంబంధించిన పూర్తి వివరాలను అనంద్ మండల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూబీసీల చైతన్యం కోసం మంథని నియోజకవర్గంలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఆనాడే బీసీ సమాజం కోసం బీసీ కమిషన్ చైర్మన్‌గా బీపీ మండల్ పోరాటం చేశారని, జనాభా దామాషా ప్రకారం బీసీలు సమాజంలో ఎంత శాతం ఉన్నారో అన్ని రంగాలలో వారికి అంతేవాటా అంటూ బీసి సమాజానికి 52శాతం రిజర్వేషన్ సాధించడం కోసం ఆయన చేసిన కృషి, పోరాటం మరువలేనిదన్నారు. ఆనాడే బీసీల పట్ల ఆయనకు ఎంత ప్రేమ భాధ్యత ఉందో మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు, బీసీల కోసం ఆయన పోరాటంలో అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నాడని, అయినా వెనుకడుగు వేయకుండా తమ పోరాటం కొనసాగించారని ఆయన గుర్తు చేశారు. ఈనాడు విద్య, ఉద్యోగ రంగాలలో 27శాతం రిజ్వేషన్‌లు బీపీ మండల్ పోరాట ఫలితమేనని ఆయన తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన 340 ఆర్టికల్ ప్రకారం బీపీ మండల్ పోరాట ఫలితమేనని ఆయన వివరించారు. బీసీ సమాజం రాజకీయంగా , ఆర్థికంగా, సామాజికంగా అబివృద్ధి సాధించాలని ఆనాడే బీపీ మండల్ గొప్పగా ఆలోచన చేశారని, అలాంటి మహనీయుడి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీపీ మండల్ ఆశయాలను నెరవేర్చడానికి బీసీలంతా ఒక్కటి కావాలని, ఆ దిశగానే తాను అడుగులు వేస్తున్నానని తెలిపారు. బీసీల్లో ఐక్యత లేకపోతే బీసీ సమాజం చాల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఎంతో నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సామాజిక వర్గ భవిష్యత్ కోసం ఆనాడే బీపీ మండల్ చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను తెలుసుకుని బీసీ సమాజాన్ని మెల్కొల్పాలనే ఆలోచనతో తాను బీపీ మండల్ జన్మస్థలం సందర్శించి వారి కుటుంబ సభ్యులను కలిసి అనేక విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. బీపీ మండల్ ఆశయాల సాధనలో తనవంతు పాత్ర పోషించి ఆయన కోరుకున్న సమాజాన్ని నిర్మిస్తామని, బీపీ మండల్ జన్మ స్థల సందర్శన నా అదృష్టంగా బావిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జెడ్పీ చైర్మన్ వెంట బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్‌లాల్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# వైజాగ్ లో జీ 20 సమిట్ హడావిడి

**విశాఖపట్టణం:**

విశాఖలో ఈ నెల 28, 29 తేదీల్లో వైజాగ్ లో జీ -20 సదస్సు జరగనుంది. దీనిలో 45 దేశాల ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. జీ-20 దేశాల ప్రతినిధులు చాలా నగరాల్లో ఈ మీటింగ్స్ జరుపుతున్నారు. అందులో భాగంగా విశాఖలోన్ఫ్రాస్ట్రక్చర్ గ్రూప్ సదస్సు జరపనుంది. వైజాగ్ లోని రాడిసన్ బ్లూ హోటల్ లో రెండు రోజుల పాటు ఈ కాన్ఫెరెన్స్ నిర్వహించనున్నారు. దీనికోసం జీవీఎంసీ (గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ) ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు . జీ -20 సదస్సును బేస్ చేసుకుని వైజాగ్ బ్రాండింగ్ కోసం కష్టపడుతోంది జీవీఎంసీ. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు వైజాగ్ వాసులను కూడా జీ -20 సదస్సులో పార్ట్నర్లను చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందుకోసం ఇప్పటికే బోట్ రేసింగ్ , కైట్ ఫెస్టివల్ లాంటి ప్రోగ్రామ్స్ ఇప్పటికే నిర్వహించింది. వీటితోపాటు ఈ వీకెండ్ లో కార్నివాల్ , మారథాన్ లను కూడా జరపనున్నారు. అలాగే వ్యర్థ పదార్థాలతో కళాఖండాల ఫెస్టివల్ ను కూడా నిర్వహించనున్నారు . వీటిలో పాల్గొనేలా వైజాగ్ వాసులను ఎంకరేజ్ చేస్తుంది జీవీఎంసీ . దీనిని “జన్ భాగిదారీ “ ప్రోగ్రామ్ గా పిలుస్తున్నారు. జీ - 20 సదస్సు నేపథ్యంలో విశాఖ సుందరీకరణ కు 100 కోట్లు కేటాయించింది ప్రభుత్వం . ఆర్కే బీచ్ నుండి రాడిసన్ బ్లూ హోటల్ వరకూ ఉన్నమార్గాన్ని అత్యంత అందంగా తయారుచేశారు . అలాగే అతిథులు చేరుకునే ఎయిర్పోర్ట్ నుండి వైజాగ్ సిటీ వరకూ ఉన్న హైవే ను సరిక్రొత్తగా మార్చేసారు . ఎటుచూసినా అతిథులకు ,ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ .. రంగురంగుల లైట్లతో వైజాగ్ ను మరింత బ్యూటిఫుల్ గా తీర్చిదిద్దారు . అలాగే సదస్సు జరిగే ఆ రెండు రోజులూ అంటే 28,29 తేదీలలో వైజాగ్ లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి . దీనికి సహకరించాలి అని పోలీసులు వైజాగ్ వాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాలమూరులో సిట్ దర్యాప్తు

**మహబూబ్ నగర్**

టీఎస్ పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ రాష్ట్రవ్యాప్తం గా సంచలనం సృష్టిస్తోంది. తొలుత పట్టుబ డిన తొమ్మిది మంది నిందితుల్లో ఆరుగురు ఉమ్మడి పాలమూరుకు చెందిన వారే ఉండ డంతో సిట్ బృందం ఇక్కడ జల్లెడ పడుతోం ది. నిందితుల విచారణలో వెలుగు చూసిన సమాచారం ఆధారంగా.. శుక్రవారం రాత్రి మహ బూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ పరి ధిలోని నవాబుపేటలో ఈజీఎస్ లో పనిచే స్తున్న కాంట్రాక్టు ఉద్యోగి ప్రశాంత్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించింది. ప్రశాంత్ ఇటీవల జరిగిన ఏఈ (సివిల్) పరీక్షతో పాటు గ్రూప్-1 ప్రిలిమ్స్ కూడా రాసినట్లు సమాచారం. ఏఈ పరీక్షకు సంబంధించి ఇతను అక్రమాలకు పాల్పడినట్లు సిట్ నిర్ధా రణకు వచ్చినట్లు తెలిసింది. లీక్ అయిన పేప ర్ను అతడు రూ.7.50 లక్షలు పెట్టి కొను గోలు చేసినట్లు సమాచారం. ఆర్టీజీఎస్, ఫోన్పే, గూగుల్ పే తదితరాల ద్వారా ఇప్పటికే అదుపులో ఉన్న ఓ నిందితుడికి డబ్బులు పంపినట్లు గుర్తించారు. ఏఈ పరీక్ష రాసిన మరో ముగ్గురు పాలమూరు పరిధిలోని షాద్నగర్కు చెందిన ఓ వ్యక్తి, మరో ఇద్దరు కూడా ఏఈ పరీక్ష రాసి నట్లు తెలిసింది. మొత్తం రూ.30 లక్షల వరకు చేతులు మారినట్లు తెలుస్తోంది. దీనిపై నవాబుపేట పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి 11 గంటల వరకు విచారణ కొనసాగిం ది. ప్రశాంత్ రెడ్డి ఇంకా ఎవరికైనా పేపరన్ను విక్రయించాడా అనే కోణంలో సిట్ ఆరాతీస్తోంది.

# బాధిత కుటుంబాలకు కలెక్టర్ సహాయం

**విశాఖపట్నం:**

ఈ నెల 22వ తేది బుధవారం అర్ధరాత్రి విశాఖ నగరం కలెక్టరేట్ సమీపంలోని రామజోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ - సంజీవిని నిధి నుండి సహాయం అందజేసారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ప్రమాదంలో మరణించిన సాకేటి దుర్గా ప్రసాద్, సాకేతి అంజలి కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఇరవై వేల రూపాయలు చెక్కును, బీహార్ కు చెందిన రాముల్లా సాహ్ కుటుంబానికి పదిహేను వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టరు అందజేశారు.

ఘటన కు సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే పూర్తి నష్ట పరిహారం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## అక్రమ మట్టి తవ్వకాలలో ప్రమాదం

**సంగారెడ్డి**

అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న జేసీబీ పై మట్టి పెళ్లల్లు విరిగిపడి డ్రైవర్ మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం చింతల్ ఘాట్ గుట్టల్లో అర్ధరాత్రి అక్రమార్కులు జేసీబీలతో మట్టి తవ్వకాలు చేపడుతుండగా ప్రమాదం జరిగింది. జేసీబీ క్యాబిన్ పై భారీ మట్టి పెళ్ల విరిగిపడడంతో డ్రైవర్ మజీద్ అందులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. హుటా హుటిన భారీ క్రేన్ రప్పించి డ్రైవర్ ను బయటికి తీసి అంబులెన్స్ లో జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు డ్రైవర్ మృతి చెందినట్లు గుర్తించారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడంతో పాటు డ్రైవర్ మృతి పై కోహీర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్థులు

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరే గూడెం గ్రామంలో రెండు కోట్ల నిధులతో వాటర్ ప్లాంట్, డాంబర్ రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన దివిస్ జనరల్ మేనేజర్ సుధాకర్ , స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాన్వాయ్ ను గ్రామస్తులు అడ్డుకున్నారు.
ప్రభుత్వం చేసే పనులకు దివిస్ నిధులు ఎందుకని దివిస్ కంపెనీ వలన ఆరెగూడెం, కాట్రేవు గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారన్నారు. బాధితులకు కి నష్టపరిహారం చెల్లించకుండ ప్రభుత్వం చేసే పనులకి వీరు నిధులు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు.
స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మధ్య వర్తిత్వంతో కంపెనీ వల్ల నష్టపోయిన రైతులకు కంపెనీ ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో దినేష్ మేనేజర్ జనరల్ మేనేజర్ ను గ్రామం నుండి పంపించివేసారు.

## లారీ ఢీకొని ఇద్దరు మహిళలు మృతి

**కోదాడ**



సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. మునగాల మండలం, అకుపాముల వద్ద జాతీయ రహదారిపై ఉన్న మొక్కలను కట్ చేస్తున్న కూలీలను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఘటనలో ఇద్దరు మహిళు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. అక్కడేవున్న జిఎంఆర్ సంస్థకు చెందిన ట్రాక్టర్ ను కుడా లారీ ఢీ కొట్టింది. మృతులు ఇద్దరు రామాపురం గ్రామానికి చెందిన వినోద, దనమ్మ.

## బైకు ప్రమాదంలో యువకులు మృతి

**ఖమ్మం**



ఖమ్మం చర్చి కాంపౌండ్ ఫ్లైఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందారు. బైక్ పై మేడిపల్లి






నుండి ఖమ్మం చర్చి కాంపౌండ్ కు వస్తుండగా ఫ్లైఓవర్ మీద బైక్ అదుపుతప్పి రెలింగ్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మృతి చెందిన యువకులు పంగిళ్ళ ఉదయ్ కుమార్ 21, పోతునూక శివ 21, మరో యువకుడు పోలగాని రవీందర్.

## నేడు భద్రకాళి సమేత వీరభద్ర స్వామికు కళ్యాణం,రథోత్సవ వేడుకలు

**తుగ్గలి**



మండల పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో వెలిసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కు ఆదివారం రోజున కళ్యాణం ను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. వేకువ జామున మొదటగా వినాయక పూజ నిర్వహించి అనంతరం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కు కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు పురోహితులు తెలియజేశారు. సాయంకాలం ఐదు గంటలకు గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆధ్వర్యంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి పారిశుద్ధ్య సమస్యలు మరియు నీటి సమస్యలు లేకుండా ముందు చర్యలు తీసుకున్నట్లు గ్రామ సర్పంచ్ రాముల విజయ్ తెలియజేశారు.

# మండలిలో టీడీపీకి ప్రతిపక్షహోదా

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి స్వరూపం మారనుంది. శాసనమండలిలో అధికార పార్టీ పూర్తి మెజార్టీ సాధించింది. బీజేపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. అలాగే శాసనసభలోనూ ఆ పార్టీకి ప్రాతినిధ్యం కూడా లభించలేదు. తాజా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో శాసనమండలిలో బలాబలాలు మారనున్నాయి. మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 58గా ఉంది. వీరిలో అధికార వైఎస్ఆర్‌సీపీ సభ్యుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 33 నుంచి గవర్నర్ కోటాలో నామినేట్ అయిన వారితో కలిపి 45కు చేరుకోనుంది. ప్రతిపక్ష టీడీపీ సభ్యుల సంఖ్య సంఖ్య 17 నుంచి 10కి తగ్గనుంది. పీడీఎఫ్‌కు ప్రస్తుతం అయిదుగురు సభ్యులుండగా ఇక ఆ సంఖ్య మూడుకు పరిమితం కానుంది. బీజేపీ ఉన్న ఒక్క సభ్యుడూ తాజా ఎన్నికల్లో ఓడిపోవడంతో ఆ పార్టీ మండలిలో ప్రాతినిధ్యం కోల్పోయింది. శాసనమండలిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ నేత పీవీఎన్ మాధవ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. దీంతో ఎమ్మెల్సీ స్థానం ఒక్కటి కూడా ఆపార్టీకి లేకుండా పోయింది. దీంతో చట్టసభల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు ప్రాతినిధ్యం లేదు. ఎమ్మెల్యే కోటాలో 7, స్థానిక సంస్థల కోటాలో 9, పట్టభద్రుల కోటాలో 3, ఉపాధ్యాయుల కోటాలో 2 మొత్తంగా 21 స్థానాలు ఖాళీ అయ్యాయి. వీటిలో 17 స్థానాలు వైఎస్ఆర్‌సీపీ , 4 స్థానాలు టీడీపీ దక్కించుకున్నాయి. టీడీపీకి చెందిన మొత్తం 11 మంది సభ్యుల పదవీకాలం ఈ నెలాఖరు అంటే 29న కొందరు, మే నెలాఖరుతో మరికొందరి సభ్యుల పదవీకాలం పూర్తికానుంది. తాజా ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి నలుగురు గెలిచారు. ఉత్తరాంధ్ర నుంచి వేపాడ చిరంజీవి రావు, తూర్పు రాయలసీమ నుంచి కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ మహిళా నేత, అధికార ప్రతినిధి పంచుమర్తి అనూరాధ విజయం సాధించడంతో కొత్తగా వీరు శాసనమండలి లో అడుగు పెట్టనున్నారు. అలాగే అధికార వైసీపీకి చెందిన ఏడుగురు సభ్యుల పదవీకాలం ఈ నెలాఖరుతో పూర్తికానుంది. తాజా ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 17 మంది గెలిచారు. దీంతో పెద్దల సభ లో వైకాపా పూర్తి మెజార్టీ ని సాధించనుంది. అలాగే ప్రస్తుతం ఎన్నికైన నలుగురు సభ్యులతో టీడీపీ 8 మందితో ప్రతిపక్ష హోదా ను నిలబెట్టుకోనుంది. గ్రాడ్యుయేట్స్ తో పాటు ఎమ్మెల్యే కోటాలో అనూహ్య విజయం సాధించడంతో ఇది సాధ్యమయింది. మండలిలో ప్రస్తుత వివిధ పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి? ప్రస్తుతం అధికార వైకాపా 45, టీడీపీ -10, పీడీఎఫ్- 2, ఇండిపెండెంట్ -1 స్థానంలో వున్నారు. అయితే ఈ ఏడాది మే లో ఇద్దరు టీడీపీ సభ్యులు రిటైర్ కానున్నారు. అలాగే ఈ జులైలో గవర్నర్ కోటాలో భర్తీ కానున్న మరో 2 ఎమ్మెల్సీ స్థానాలతో కలిపి అధికార పార్టీ బలం 47కు చేరనుంది. టీడీపీ కేవలం 8 మంది సభ్యులకు పరిమితం కానుంది. మళ్లీ రెండేళ్ల తర్వాతే మండలికి వివిధ కేటగిరీల కింద ఎన్నికలు జరుగుతాయి. వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ పార్టీకి చాలా పరిమితంగా సభ్యులు ఉండేవారు. ఇప్పుడు పూర్తి మెజార్టీ వచ్చింది.

# టీ కాంగ్రెస్ లో కొత్త పంచాయితీ

**హైదరాబాద్ :**

తెలంగాణ కాంగ్రెస్ నాయకుల మధ్య లొల్లి సరిపోనట్టు ఏఐసీసీ నాయకులు కూడా వివాదాలకు కారణం అవుతున్నారు. ఏఐసీసీలో కీలక నేతగా ఉన్నామని.. ఇక్కడి నాయకులకు చెప్పకుండా తెలంగాణ అంశాల్లో వేలు పెట్టడంతో ఆ ఇద్దరు నాయకులకు మండిందట. అదే ఇప్పుడు వివాదమై కూర్చుంది. తెలంగాణ కాంగ్రె సీనియర్ నాయకుడు కోదండరెడ్డి చాలా ఏళ్లుగా ధరణి సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ధరణి వెబ్‌సైట్‌తో ఇబ్బంది పడుతున్న రైతుల సమస్యలపై జిల్లాల వారీగా ఆందోళనలు చేపట్టారు. సమస్యల తీవ్రతను బట్టి పిసిసి స్థాయిలో ఒక కమిటీని కూడా వేశారు. ఆ కమిటీకి ఛైర్మన్‌గా దామోదర రాజనర్సింహను నియమించారు. గాంధీభవన్‌లో పలు దఫాలుగా పార్టీ నాయకులతో సమావేశాలు కూడా జరిగాయి. ధరణిలో రైతుల సమస్యలపై సమీక్షలు కార్యాచరణలను సిద్ధం చేశారు. కానీ ఎఐసిసిలో ఉన్న కొప్పుల రాజు ధరణి అంశంపై వేలు పెట్టారు. మొదటి నుంచి ధరణిపై పోరాటం చేస్తున్న కిసాన్ కాంగ్రెస్ నాయకులను కాదని.. కనీస వారికి సమాచారం ఇవ్వకుండా ధరణి అదాలత్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదే అంశంపై కొన్నేళ్లుగా పనిచేస్తున్న కోదండరెడ్డిని గాని? ధరణి కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న దామోదర రాజనర్సింహను గాని సంప్రదించలేదట .ధరణి అదాలత్ ఏంటన్నది చర్చించ కుండా.. కార్యాచరణ ప్రకటించడంపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొప్పుల రాజు ఏఐసీసీలో ఉంటూ కనీసం రాష్ట్రంలో ఆ సమస్యపై పోరాడుతున్న నాయకులతో చర్చించ కుండా పెద్దపల్లిలో ధరణి అదాలత్ ప్రారంభించడంపై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. పార్టీ ఇప్పుడిప్పుడే గాడిన పడుతుంటే ఏఐసీసీ నాయకులు కొత్త సమస్యలు తెచ్చిపెడుత ున్నారని పిసిసిలోని ఓ ముఖ్య నాయకుడు ఒంటి కాలిపై లేస్తున్నారు. ధరణి కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న దామోదర రాజనర్సింహ కూడా కొప్పుల రాజు తీరుపై ఆగ్రహంతో ఉన్నట్టు సమాచారం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ పత్రం ఇవ్వడమే ధరణి అదాలత్ ఉద్దేశం. అయితే కొప్పుల రాజు.. దామోదర రాజనర్సింహకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం ఏర్పాటు చేశారనేది ప్రధానమైన ఆరోపణ. ఈ అంశంపై ఇటీవలే ఢిల్లీ వెళ్లి పార్టీ పెద్దలతో మాట్లాడారు రాజనర్సింహ. సమన్వయం లేకుండా ఎవరికి వారు కార్యక్రమాలు చేస్తే ఎలా అని ఆయన ఢిల్లీలో పార్టీ పెద్దలను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ధరణి అదాలత్ కోసం పనిచేయాల్సింది కిసాన్ కాంగ్రెస్ నేతలే. కానీ కొప్పుల రాజు తీరు ప్రస్తుతం టీ కాంగ్రెస్‌లో మరో సమస్యకు కారణం అయ్యింది. ఫీల్డ్‌లో పనిచేయడానికి తమ అవసరం గుర్తొచ్చి వెంటనే రావాలని పిలుస్తున్నారని.. అదేదో ముందే చెప్పడానికి ఎందుకు వెనకాడు తున్నారని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారట. ప్రస్తుతం ఈ సమస్య ఎలాంటి మలుపులు తిరుగుతుంది? పార్టీ పెద్దలు పిలిచి వివరణ అడుగుతారా? ఆగ్రహంతో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలను బుజ్జగించేది ఎవరు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం




**ఖమ్మం**

మారిన జీవన విధానం, పెరిగిన ఒత్తిడితో ప్రజలు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా నేపధ్యంలో అత్యవసర సమయాల్లో చేపట్టే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి పి ఆర్ అవగాహన కార్యక్రమంను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు, సిబ్బందికి సి పి ఆర్ చేసే విధానాన్ని వైద్యులు చేసి చూపించారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో వయసుతో సంబంధం లేకుండా పెరిగినప్రధానంగా, చిన్నా పెద్ద తేడా లేకుండా గుండె పోటుతో ఉన్నట్టుండి కుప్ప కూలిపోతున్నారన్నారు .అలాంటి సమయంలో వారిని కాపాడేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎంతో ప్రయోజనకరం అని, ఈ పద్ధతిని అనుసరించి గుండె లయ ను సాధారణ స్థాయికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఛాతి ఎడమ భాగంపై చేతులతో ఒత్తిడి పెంచి కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణం పోసే అవకాశం ఉండడంతో ఈ విధానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకోసం జిల్లాలో విడతల వారీగా వైద్య అరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర విభాగాలైన మెడికల్, పోలీస్, మున్సిపల్, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి, ఆ తర్వాత విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉరుకులు, పరుగుల జీవనం.. మారుతున్న ఆహారం, పరిస్థితుల కారణంగా అనేక మంది గుండెపోటుకు గురవుతున్నారని, వయస్సుతో సంబంధం లేకుండా సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు గురై ఉన్నచోటే కుప్పకూలిపోతున్నారని, ఇలాంటి పరిస్థితిలో వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,ఎమ్మెల్సీ తాత మధు,కలెక్టర్ గౌతమ్,డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు,జాయింట్ కలెక్టర్ మధుసూదన్,అసిస్టెంట్ కలెక్టర్ స్నేహలత, డిఎంహెచ్వో మాలతి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కు సిట్ నోటిసులు

**హైదరాబాద్**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు సిట్ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఆదివారం ఉదయం 11 గంటలకు సిట్ ముందు హాజరు కావాలంటూ నోటిసులు ఇచ్చారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి పై సంజయ్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు తీసుకురావాలంటూ నోటీసులో పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన నోటీసు తనకు అండలేదంటు సంజయ్ అనడంతో మరోసారి నోటిసులు జారీ చేసారు. సిట్ అధికారి మాట్లాడుతూ ఈరోజు మరోసారి బండి సంజయ్ కి నోటీస్ ఇచ్చాం. వాస్తవాలు ,ఆధారాలు సిట్ అధికారులకు అందించాలని కోరాం. అయన 26వ తేదీన హాజరవుతానని చెప్పారని అన్నారు.

## గొడ్డలి తో టిడిపి నాయకుడు హల్చల్

**గుంటూరు**

గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఒక టీడీపీ నేత గొడ్డలి తో హల్చల్ చేసాడు. పెనుమాక గ్రామంలో రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జనసేన నేతలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. మా ఏరియా లో మీరు ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తారా అంటూ టిడిపి నాయకుడు పట్టాన్ అక్బర్ ఖాన్ వాటిని చింపి వేశాడు.
ఎవరైనా ప్రశ్నించడానికి వస్తే దుర్భషలాడుతు నరికేస్తా అంటూ గొడ్డలి తీసుకుని రోడ్డు మీద హల్చల్ చేశాడు. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురి అయ్యారు. జరిగిన ఘటన పై జనసేన నాయకులు తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు

## లోడ్ తో ఉన్న లారీ బోల్తా తప్పిన పెను ప్రమాదం

**విశాఖపట్నం**

విశాఖ గాజువాక హై స్కూల్ రోడ్ లో లోడ్ తో ఉన్న లారీ బోల్తా పడింది. హెవీ కరెంటు వైర్స్ ఉన్న ఐరన్ ఫోన్ ను రెవర్స్ లో ఢీకొనడటంతో ఘటన చోటు చేసుకుంది.లారీ డ్రైవర్ కు గాయాలు.. ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు స్కూల్ కి వెళు న్న సమ యంలో ఈ ఘటనజరిగింది. అయితే ఎవరికి ఏ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## బీజేపీకి ఆర్థికం కంటే రాజకీయమే ప్రాధాన్యమైనది: కేటీఆర్

**హైదరాబాద్**



ర్లమెంటరీ ప్యానెల్ నివేదికపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. వ్యాపారవేత్తలను ఆకర్షించడంలో దేశం విఫలమైందన్న ప్యానెల్ పేర్కొంది. చైనా నుంచి బయటకు వచ్చే వ్యాపారులను ఆకర్షించలేదని నివేదికలో పేర్కొనడం జరిగింది. బీజేపీకి ఆర్థికం కంటే రాజకీయమే ప్రాధాన్యమైందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయానికి ప్రాధాన్యమిస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయి. టెలిప్రాంప్టర్చూసి ప్రసంగించడం సులువే. పటిష్ట ప్రయత్నాలు లేకపోతే ఫలితాలు రావడం కష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తిరుమలకు నూజివీడు మామిడి

**నూజివీడు**

ఏలూరు జిల్లా నూజివీడు నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి మామిడికాయలు, కూరగాయలను రైతులు పంపించారు.
కూరగాయలు,మామిడికాయల లోడుతో వెళుతున్న లారీకి తొలుత శ్రీ వెంకటాచల స్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు పండితులు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కూరగాయలు, మామిడికాయల లారీనీ జండా ఊపి తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపించారు. 67 బస్తాలు మామిడికాయలు నూజివీడు మండలం రావిచర్ల రైతులు అందించారు. వివిధ రకాల కూరగాయలు న నూజివీడు మండలం దేవరగుంట రైతులు అందించారు. తిరుమల తిరుపతి ఏడుకొండల స్వామి వారి చెంతకు 12టన్నుల నూజివీడు మామిడి,కూరగాయలు చేరనున్నాయి.

## పంజాగుట్ట సెంట్రల్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్**

పంజాగుట్ట సెంట్రల్ చౌరస్తాలో? అంబెద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ చొరవతో విగ్రహ ఏర్పాటు కోసం మంత్రి కేటీఆర్ అనుమతి ఇచ్చారు. ఏప్రిల్ 14న విగ్రహం ఆవిష్కరణ వుంటుంది. ఈ నేపథ్యంలో విగ్రహం ఏర్పాట్లను ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిశీలించారు. . ప్రజల మనోభావాలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నాంమని అయన అన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# అనర్హతా వేటుతో రాజకీయాల ములుపు

**హైదరాబాద్ :**

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు పై 24 గంటలు గడవక ముందే లోక్ సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేసింది కేంద్ర ప్రభుత్వం.. ప్రజా ప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామంటూ లోక్ సభ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.. ఈ చర్యపై విపక్షాలు భగ్గు మంటున్నాయి.. కాంగ్రెస్ ను దూరంగా ఉంచే పార్టీలు సైతం ఇప్పుడు ఆయనకు సంఘీభావం ప్రకటిస్తున్నాయి.. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ వ్యాఖ్యానించారు.. ఇక రాహుల్ అంటే మండిపడే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జీ సైతం రాహుల్ పై వేటు బిజెపి నియంతృత్వ ధోరణికి నిదర్శనమంటూ మండి పడ్డారు. వామ పక్షాలు ఈ చర్యను ముక్త కంఠంతో ఖండిచాయి.. డిఎంకె అధినేత స్టాలిన్ ఒక చిన్న మాటకే అంత పెద్ద శిక్ష విధించడం బిజెపి అధిపత్య పోకడే నంటూ తప్పు పట్టారు.. రాహుల్ తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నదంటూ పేర్కొన్నారు.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి ఈ చర్యను తప్పుపట్టారు.. విపక్షాల గొంతును ఇంట, బయట కూడా వినిపించకుండా చేయడమే బిజెపి లక్ష్యంగా మారిందన్నారు. లోక్‌సభ నుంచి రాహుల్ గాంధీని అనర్హత వేటు వేయడం విస్మయం కలిగిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు. యావత్ దేశాన్ని భయాందోళనలకుగురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అహంకారంతో వ్యవహరిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా 130 కోట్ల మంది ప్రజలు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఇలా శిక్ష వేయడం అలా ఆయనపై ఎంపీగా అనర్హతా వేటు వేయడం సంచలనంగా మారింది. నిజానికి రాహుల్ గాంధీకి గుజరాత్ లోని సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించినప్పుడే.. ఆ కేసు అంత తీవ్రమైనదా అని ప్రజలు పరిశీలించారు. నిజానికి అది రాజకీయ విమర్శల కేసు. సాధారణంగా ఇలాంటివి రాజకీయాల్లో ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. రాజకీయ నాయకుడు మాట్లాడిన ప్రతి మాటకు పెడార్థాలు తీసుకుని తమ మనోభావాలు దెబ్బతిన్నాయని కోర్టులకు వెళ్లడమో.. కేసులు పెట్టడమే చేస్తుంటారు. కానీ ఇవన్నీ పొలిటికల్ స్టంట్స్ మాత్రమే. ఎందుకంటే దేశంలో ఉన్న భావ ప్రకటనా స్వేచ్ఛ మేరకు మాట్లాడుకోవచ్చు. మనోభావాలు దెబ్బతీశాయా లేదా అన్నది నిర్ధారించడానికి ప్రత్యేకమైన ప్రమాణాలేమీ లేవు. కానీ రాహుల్ విషయం?ల నిర్ధారించింది. కఠినమైన శిక్ష విధించింది. అయితే రాహుల్ లాంటి నాయకుడికి విధించడంతోనే అసలు సమస్య వచ్చింది. ఆయనపై కుట్ర చేస్తున్నారన్న అభిప్రాయం ఓ వర్గం బలంగా వినిపించడానికి కారణం అవుతోంది. దేశంలో రాజకీయ నేతలు చేసిన నిజమైన నేరాలకు శిక్షలు పడటం అరుదు. రాజకీయం అన్న తర్వాత నేతలు అనేక మాటలు అనుకుంటూ ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో అయితే బూతులు తిట్టుకుంటూ ఉంటారు. అసందర్భ ఆరోపణలు చేసుకుంటూ ఉంటారు. ఏం జరిగినా ప్రత్యర్థులకు అంటించడమే రాజకీయం అనేలా మారిపోయింది. చాలా మంది పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. విచారణలు జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి జరుగుతున్నాయి కానీ.. కానీ ఇంత వరకూ ఎవరికీ శిక్షలు పడలేదు. నిజానికి పరువు నష్టం కేసుల్లో ఇంత కఠినమైన శిక్షలు వేస్తారని ఎవరూ అనుకోరు. కానీ సూరత్ కోర్టు రాహుల్ గాంధీని ఇలాగే వదిలేస్తే.. అంతకు మించిన మాటలంటారని ఊహించింది. మొత్తానికి రాహుల్ గాంధీపై విధించిన శిక్ష మాత్రం దేశ రాజకీయ పరిస్థితులపై భిన్నమైన వాతావరణాన్ని కల్పించింది ఈ మాటలకే రెండేళ్ల జైలు శిక్ష వేస్తే.. రాజకీయ నాయకులందరికీ శిక్షలు పడాల్సిందేనని సెటైర్లు వినిపిస్తున్నాయి. బీజేపీయేతర పార్టీలు, నేతలు ఉండకూడదన్న కుట్రలో భాగమేనని విపక్ష పార్టీలు అనుమానిస్తున్నాయి. ప్రతి చిన్న అంశానికీ అనర్హతను ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తే ప్రజాస్వామ్యం క్రమంగా క్షీణించిపోతుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. పదవి కోల్పోయిన వ్యక్తిగా రాహుల్ కు పైకోర్టులో అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉందన్న ఆయన.. ఒక వేళ పై కోర్టులో శిక్షను తగ్గించినట్లయితే అనర్హత వేటును వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అయితే భారతీయ జనతా పార్టీ నేతలు మాత్రం రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేయడాన్ని తమదైన శైలిలో సమర్థిస్తున్నారు. సాధారణంలో ప్రధాని పదవికి పోటీలో ఉన్న వ్యక్తిగా రాహుల్ గాంధీని దేశ ప్రజలు చూస్తారు. ఆయనను ఓ చిన్న కారణంతో అసలు పోటీ లేకుండా ఎలిమినేట్ చేస్తారని ఎవరూ ఊహించి ఉండరు. ఇప్పటి వరకూ మన ప్రజాస్వామ్యంలో అలా జరగలేదు. ఎంతో మంది రాజకీయ నేతలు అంత కంటే తీవ్ర నేరాల కేసులను ఎదుర్కొంటున్నారు. అందులో వేల కోట్ల అవినీతి దగ్గర్నుంచి హత్యల వరకూ అత్యంత క్రూరమైన నేరాలు ఉన్నాయి. వారి కేసులు ఏళ్ల తరబడి సాగుతున్నయి. వారెవరి కేసులు తేలడం లేదు. అనర్హతా వేటు పడటం ?దు. ఈ భావన ఎక్కువ మంది ప్రజల్లో ఉంది. అదే రాహుల్ గాంధీపై సానుభూతి పెరగడానికి కారణం అయితే మొత్తం రాజకీయం మారిపోతుంది. అందుకే రాహుల్ గాంధీపై అనర్హతా వేటు.. ఇప్పుడు దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిందని అనుకోవచ్చు.

# రేవంత్ ప్లేస్ మార్చుకుంటున్నారా..

**మహబూబ్ నగర్ :**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి. ఆయన్ను ఓడించేందుకు అధికారపార్టీ కొడంగల్‌లో సర్వ శక్తులు ఒడ్డి సక్సెస్ అయ్యింది. తర్వాత మల్కాజ్‌గిరి లోక్‌సభకు పోటీ చేసిన రేవంత్ ఎంపీగా గెలిచారు. అప్పటి నుంచి రేవంత్ కొడంగల్ వదిలేశారనే ప్రచారం జరిగింది. నియోజకవర్గాన్ని తన సోదరుడు తిరుపతిరెడ్డికి అప్పగించారు రేవంత్. దాంతో తిరుపతిరెడ్డే పోటీ చేస్తారని అంతా అనుకున్నారు. కానీ.. ఇటీవల కొడంగల్‌కు రేవంత్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుండటంతో కొత్త చర్చ మొదలైంది. పైగా కొడంగల్ నుంచే పోటీ చేస్తానని పీసీసీ చీఫ్ వర్గం నుంచి లీకులు కూడా బలంగా వస్తున్నాయి. వాస్తవానికి మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధిలోని ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రేవంత్ పోటీ చేస్తారని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ చీఫ్ ఇక్కడ పోటీ చేస్తే ఆ ప్రభావం చుట్టుపక్కల నియోజకవర్గాలపైనా ఉంటుందని వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలో తేల్చారట. దాంతో ఉప్పల్, ఎల్బీ నగర్, మేడ్చల్, కల్వకుర్తి నియోజకవర్గాల్లో ఏదో ఒకటి రేవంత్ ఎంచుకుంటారని అనుకున్నారు. కానీ.. ఆ ప్రచారాలను తోసిరాజని.. కొడంగల్ నుంచే పోటీ చేస్తానని సన్నిహితుల దగ్గర చెబుతున్నారట రేవంత్‌రెడ్డి. లోక్‌సభ ఎన్నికల్లో రేవంత్‌కు లీడ్ ఇచ్చిన ఎల్బీ నగర్ నుంచే పోటీ చేయాలని ఆయనపై స్థానిక కేడర్ నుంచి ఒత్తిడి ఉంది. పైగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సొంత సామాజికవర్గం కూడా కలిసి వస్తుందని చెప్పారట. ఇలా ఎన్ని లెక్కలు ఉన్నా.. కొడంగల్‌లో మాత్రం పార్టీ కేడర్.. అనుచరులు చెల్లాచెదురు కాకుండా జాగ్రత్త పడ్డారు రేవంత్. తిరుపతిరెడ్డి కూడా శ్రేణులకు అందుబాటులో ఉండటంతో కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారట. గతంలో కొడంగల్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుర్నాథరెడ్డిని కాంగ్రెస్‌లో చేర్పించేందుకు మంతనాలు జరుగుతున్నాయి. అది కూడా రాజకీయంగా కలిసి వచ్చే అంశంగా కేడర్ అభిప్రాయ పడుతోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇక ఆలస్యం చేయకుండా.. కొడంగల్‌లో రేవంత్ అనుచరులు కూడా వేగం పెంచుతున్నారట. అంతా కదన రంగంలోకి దూకాలని స్పష్టం చేస్తున్నారట. దీంతో నియోజకవర్గంలో వేడి రాజుకుంటోంది. కాంగ్రెస్ వ్యూహాలకు తగ్గట్టుగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితోపాటు.. అధికారపార్టీ కూడా రణతంత్రం రచిస్తుండటంతో ఈసారి హైఓల్టేజ్ పోరు తప్పదని అనుకుంటున్నారు.

# 8 ఏళ్లు సహజీవనం... చివరికి....

**హైదరాబాద్ :**

పాపం.. అతడి అసలు రూపం తెలియక గాఢంగా ప్రేమించింది.. అతనే సర్వస్వమని నమ్మింది.. ఇంట్లో వారిని సైతం వదిలిపెట్టి.. అతనితో సహజీవనానికి ఒప్పుకుంది. అలా కొన్నేళ్లు గడిచిపోయాయి.. చివరకు ఆ దుర్మార్గుడు మరో పెళ్లి చేసుకున్నాడని తెలిసి తట్టుకోలేకపోయింది.. ప్రియుడి వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడింది. ఈ దారుణ ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సహజీవనం చేస్తున్న వ్యక్తి వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం2లోని ఇందిరానగర్ వాసి ఆర్. సదానంద్ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో నివసించే రెడపాక పల్లవి (27) తో పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరు కూడా ఎనిమిదేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. అయితే, ఆమెతో సహజీవనం కొనసాగిస్తూనే అతను మరో యువతిని పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలకు తండ్రయ్యాడు. అయినప్పటికీ.. పల్లవితో సహజీవనం కొనసాగిస్తూ వచ్చాడు. ఈ క్రమంలో సదానంద్ కొద్దిరోజులుగా ఆమెపై దాడికి పాల్పడడంతోపాటు తీవ్రంగా వేధిస్తున్నాడు. దీంతో పల్లవి ఈనెల 22న బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా బొట్లవనపర్తిలో నివసించే తన తల్లికి ఫోన్ చేసి సదానంద్ తనను తీవ్రంగా కొడుతున్నాడని వాపోయింది. చనిపోవాలని అంటున్నాడని.. లేదంటే పుట్టింటికి వెళ్లిపోవాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆమెతో గోడువెళ్లబోసుకుంది. దీంతో పల్లవి తల్లి 24న ఉదయాన్ని హైదరాబాద్ బయలుదేరింది. ఆమె మార్గమధ్యలో ఉండగానే సదానంద్ ఫోన్ చేసి, రాత్రి పల్లవి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమెతో చెప్పాడు. అనంతరం హైదరాబాద్ నగరానికి చేరుకున్న పల్లవి తల్లి లక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సదానంద్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కర్ణాటకలో ఉనికి కోసం జేడీఎస్ పోరాటం

**బెంగళూరు :**

జనతాదళ్ సెక్యులర్ (జేడీఎస్).. కర్ణాటక రాజకీయాల్లో ఎప్పుడు సంచలనాలు జరిగినా వార్తల్లో నిలిచే పార్టీ ఇది! సొంతంగా ప్రభుత్వాన్ని స్థాపించలేకపోయినా.. అనేక సందర్భాల్లో 'కింగ్ మేకర్'గా ఆవిర్భవించి.. సీఎంతో పాటు ఇతర కీలక పదవులను వెనకేసుకుంది జేడీఎస్. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. జేడీఎస్‌మరోమారు వార్తల్లో నిలుస్తోంది. ఈసారి మాత్రం పరిస్థితులు పూర్తిగా మారిపోయినట్టు కనిపిస్తోంది. కింగ్ మేకర్ స్థాయి నుంచి పార్టీ ఉనికి కోసం పోరాటం చేసే స్థాయికి జేడీఎస్ పడిపోయిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 'కింగ్ మేకర్'గా ఆవిర్భవించి కర్ణాటకలో సంచలన పరిణామాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది జేడీఎస్ బీజేపీ, కాంగ్రెస్‌లు మెజారిటీ సాధించలేకపోవడంతో జేడీఎస్?ను అధికారం వరించింది. కాంగ్రెస్?తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి.. కర్ణాటక రాజకీయాల్లో తన శక్తిని చాటిచెప్పింది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రభుత్వం కూలడం, రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరగడం, పార్టీలో అంతర్గత కలహాలు, వలసలతో జేడీఎస్? ఉక్కిరి బిక్కిరి అవుతోంది. మరీ ముఖ్యంగా.. జేడీఎస్? ఒక కుటుంబానికి చెందిన పార్టీ అని బీజేపీ చేసిన ప్రచారాలు మంచి ఫలితాల్ని ఇచ్చినట్టు కనిపిస్తోంది. వారసత్వ రాజకీయాలు చేస్తోందనే మచ్చ ఆ పార్టీపై పడింది. జేడీఎస్ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని దేవెగౌడ వయస్సు రిత్యా రాజకీయాలకు దూరంగా ఉండటం కూడా పార్టీకి ఒకింత నష్టం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన కుమారుడు హెచ్?డీ కుమారస్వామి ఒక్కరే.. పార్టీ బాధ్యతలను తన భుజాల మీద మోసుకుని నడిపిస్తున్నారు. 1999లో జేడీఎస్?ను స్థాపించారు దేవెగౌడ. అప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఒక్కసారి కూడా ఈ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. రెండుసార్లు సంకీర్ణ ప్రభుత్వాలను నడిపింది. 2006 ఫిబ్రవరిలో బీజేపీతో కలిసి 20 నెలల పాటు రాష్ట్రాన్ని పాలించింది. 2018 మేలో కాంగ్రెస్‌తో కలిసి 14 నెలలపాటు అధికారంలో నిలిచింది. ఈ రెండు సందర్భాల్లోనూ కుమారస్వామి సీఎంగా నిలిచారు. ఈసారి మాత్రం.. చరిత్రను తిరగరాయాలన్న దృఢసంకల్పంలో ఉంది జేడీఎస్. రాష్ట్రంలో స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 'మిషన్ 123' అనే పేరుతో పార్టీలో ఉద్యమం చేపట్టింది. త్వరలో 224 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో.. 123 సీట్లల్లో గెలిచి, ప్రభుత్వాన్ని స్థాపించాలన్నదే ఈ మిషన్? లక్ష్యం. ఇందుకోసం ప్రాంతీయ వాదాన్ని అస్త్రంగా ఉపయోగిస్తోంది. 'కన్నడ ప్రజల గౌరవం' అంటూ విపరీతంగా ప్రచారాలు చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న ఒకైక కన్నడిగ పార్టీ తమదేనని.. జేడీఎస్?ను గెలిపిస్తే కర్ణాటకను గెలిపించినట్టేనని ప్రజల్లోకి వెళుతోంది. కానీ ఈ మిషన్ సక్సెస్ అవుతుందా అని ఇటు సొంత పార్టీ సభ్యుల్లో, అటు రాజకీయ విశ్లేషకుల్లో ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత రికార్డులను చూస్తే.. కర్ణాటక ఎన్నికల్లో.. జేడీయూ ది బెస్ట్ పర్ఫార్మెన్స్ చేసి దాదాపు రెండు దశాబ్దాలు గడిచిపోయింది! 2004 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో.. 58 సీట్లు గెలిచింది ఈ పార్టీ. ఇదే జేడీఎస్?కు అత్యధికం. 2013లో 40 సీట్లు వెనకేసుకుంది. ఇక 2018 ఎన్నికల్లో 37 సీట్లతో కింగ్ మేకర్‌గా అవతరించింది. ఇది ఇలా ఉండగా.. పార్టీపై ఓ వర్గం నేతలు మాత్రం ఎన్నో ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తోంది. ఈసారి మరింత మెరుగైన ప్రదర్శన చేసి.. 'రాజకీయాల'తో ప్రభుత్వ స్థాపనలో కీలక పాత్ర పోషించాలని వారు అభిప్రాయపడుతున్నట్టు సమాచారం. ఇందుకోసం.. గతంలో కన్నా ఇంకొన్ని సీట్లు ఎక్కువ గెలిస్తే సరిపోతుందని వీరు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఏడు గంటల్లో తిరుపతి

**హైదరాబాద్ :**

వారి భక్తులు ఎప్పుడెప్పుడూ అని ఎదురు చూస్తోన్న వందేభారత్ రైలుపై మరో కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఏప్రిల్ నెలలో ఈ రైలును పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోన్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అప్‌గ్రెడేషన్ పనుల ప్రారంభానికి వచ్చే నెలలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది. ఆ సమయంలో వందేభారత్ రైలును సైతం జెండా ఊపి ప్రధానమంత్రి ప్రారంభించనున్నారని సమాచారం. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన మాత్రం రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రయిల్ రన్ పూర్తయింది. అంతేకాకుండా.. ఈ రెండు నగరాలను కనెక్ట్ చేసేందుకు నాలుగు మార్గాలు అందుబాటులో ఉండగా.. మొదటిగా నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ వెళ్లే రూట్‌లోనే వందేభారత్‌ను నడపనున్నారట. అంటే సికింద్రాబాద్ నుంచి బీబీనగర్, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట మీదుగా ఈ వందేభారత్ రైలు తిరుపతి చేరుకోనుంది. ఆ తర్వాత శావల్యపురం-ఒంగోలు రూట్ పూర్తయ్యాక.. అటు నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను తిప్పనున్నారని సమాచారం. ఇక వందేభారత్ రైలు ప్రారంభమైతే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతి.. 12 గంటలు కాస్తా.. ఇకపై ఆరున్నర గంటల నుంచి 7 గంటల ప్రయాణం అవుతుంది. కాగా, వందేభారత్ రైలులో ఎగ్జిక్యూటివ్ చైర్ కారు ధర రూ. 2వేలు పైచిలుక.. ఏసీ చైర్ కారు రూ. 1150గా ఉండొచ్చునని సమాచారం

# గ్రామపంచాయతీ అవార్డులను అందచేసిన మంత్రి ఎర్రబెల్లి

**వరంగల్**



ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 9 వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జనగామ జిల్లాలోని 36 గ్రామ పంచాయతీలకు అవార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందచేశారు. మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ అవార్డులు పొందిన అందరికీ అభినందనలు! శుభాకాంక్షలు!! ఏప్రిల్ 24 జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 9 వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఈ అవార్డులు అందచేస్తున్నం. జనగామ జిల్లాలోని 36 గ్రామ పంచాయతీలకు ఈ అవార్డులను ఇచ్చాం. స్థానిక స్వపరిపాలన లో పంచాయతీల పనితీరును మెరుగు పరచడానికి, వారిని ప్రోత్సహించడానికి ఈ అవార్డులు అండచేస్తున్నామన్నారు. పంచాయతీల మధ్య, సర్పంచుల మధ్య పోటీ తత్వం పెరిగి, మరింత అభివృద్ధి జరగాలనేది సంకల్పం. వివిధ ప్రామాణిక సూచికల ఆధారంగా ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగింది. పేదరికం లేని, ఆరోగ్యవంతమైన, చైల్డ్ ఫ్రెండ్లీ, నీరు సమృద్ధిగా ఉన్న, పచ్చదనం, పరిశుభ్రత కలిగిన, మౌలిక సదుపాయాలతో కూడిన స్వయం సమృద్ధి, సామాజిక భద్రత, సుపరిపాలన ఉన్న, మహిళా స్నేహ పూర్వక వంటి మొత్తం 9 అంశాలలో ఒక్కో విభాగానికి 3 చొప్పున గ్రామాలను ఎంపిక చేసి, అవార్డులు ఇస్తున్నాం. గతంలో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచినీటి కి, కరెంటుకు, కిరాయిలకు కూడా నిధులు ఉండేవి కావు. ఎంపీలు, ఎమ్మెల్యేల డబ్బులు సరిపోయేవి కావి. సర్పంచులు అప్పుల పాలు అయ్యేవారు. సీఎం కెసీఆర్ 40 వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా ల ద్వారా నీరిస్తున్నరు. గ్రామ పంచాయతీలకు కనీసం నిర్వహణ బాధ్యతలు, ఖర్చులు లేకుండా మంచినీరు అందుతున్నది. ఇవ్వాళ తెలంగాణ మహిళలకు ఆత్మగౌరవం పెరిగే విధంగా చూశారు. ఇవ్వాళ మహిళలు బిందె పట్టి, రోడ్డు ఎక్కి నీటి కోసం వెళుతున్నారా? చస్తే దహన సంస్కారాలు చేయాలంటే ఎంత తిప్పలు పడేది? ఇవ్వాళ వైకుంఠ ధామాలు వచ్చాయి. చివరకు చెత్త ఎత్తాలంటే కూడా తిప్పలు ఉండే. సకల సదుపాయాలు కల్పించే విధంగా గ్రామాలను సీఎం కెసిఆర్ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేశారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇచ్చారు. గ్రామాలకు ఆదాయం పెరిగే విధంగా ప్రణాళికలు రూపొందించారని అన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ

**విజయవాడ**

రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలుకు పాల్పడుతున్నారంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఆందోళనలు, నిరసనలు శనివారం కొనసాగాయి. ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ దేశంలో కుల మత విద్వేషాలను బీజేపీ రెచ్చగొడుతుంది. మోడీ, అమిత్ షాలు దొంగలకు ప్రజాధనాన్ని దోచి పెడుతున్నారు. వీరి అవినీతిని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పార్లమెంటు లో కూడా వారిని అక్రమాలను ప్రశ్నిస్తారనే భయం వారిలో ఉంది. అందుకే సూరత్ కోర్టీ తీర్పు ఆధారాంగా పార్లమెంట్ లో అనుర్హుడిగా ప్రకటించారు. రెండేళ్లు జైలు శిక్ష పడిందనే సాకుతో.. ఇప్పటికిప్పుడు నిర్ణయిస్తారా. వేల కోట్ల రూపాయలు దోచుకున్న వారిని మాత్రం మోడీ కాపాడతారా . ఎన్నికలలో ధైర్యంగా ఎదుర్కోలేక గతంలో తప్పుడు కేసులు పెట్టారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలతో ఎన్నుకోబడిన వ్యక్తిని ఎలా అనర్హుడిగా ప్రకటిస్తారు. మోడీ, అమిత్ షాలు విధానాలపై ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా మా నాయకుడికి అండగా ఉంటాం.

# తిరుపతి లో కారు బీభత్సం

**తిరుపతి**

డ్రైవర్ బ్రేక్ తొక్కపోయి ఎక్సలేటర్ తొక్కడం తో రోడ్డు ప్రక్క షాపులోకి ఒక షిఫ్ట్ కారు దూసుకెళ్లింది. శనివారం నాడే షోరూం నుండి కొత్తగా కారు తీసుకుని ఇంటికి వెళ్లుతున్న సమయంలో ఘటన చోటు చేసుకుంది. డ్రైవింగ్ రాకపోవడమే ప్రమాదానికి కారణమని పోలీసులు కేసు నమోదు చేసారు. ఘటన నాలుగు బైక్ లు ధ్వంసం అయ్యాయి.

# దేవాలయాలను సందర్శించిన నాగపంచమి బృందం

**హైదరాబాద్**

స్టార్‌మా లో త్వరలో ప్రసారం కానున్న నాగపంచమి సీరియల్ బృందం హైదరాబాద్ లోని సైనిక్‌పురి, ఉప్పల్‌లలో దేవాలయాలను సందర్శించి నాగదేవతల అనుగ్రహాన్ని కోరారు. నాగదేవతగా పాములను కొలిచే మనిషి, ఆ పామును చూడగానే విష సర్పంగా భావించి చంపేయడానికి సిద్ధమవుతాడు. పగబట్టిన పాము, మనిషి బంధం చూపుతూ ఎన్నో కథలు చాలామందికి తెలుసు. సైన్స్ , అసలు పాములు పగబట్టవని , అదంతా ఉత్తిదే అని కొట్టి పడేస్తే, నమ్మకాలు మాత్రం అబ్బే, పాములు పగబడతాయి, తమకు అనుభవాలున్నాయనే వారు కొందరు. పాములకు, మనుషులకు మధ్య ఈ పగ,ప్రతీకారాలేనా ? ఇంకేమీ లేవా ? అని అంటే చాలానే ఉన్నాయి. ఆ బంధాలనే తాము చూపుతామంటూ స్టార్ మా వినూత్నమైన కథనంతో నాగపంచమి సీరియల్‌తో వస్తుంది. పాలు పోసి కాపాడమ్మా అని నిర్మలమైన మనసుతో ప్రార్థిస్తే చాలు తానున్నాననే నాగదేవత కథనంతో తీర్చిదిద్దిన ఈ సీరియల్ స్టార్ మాలో మార్చి 27 నుంచి రాత్రి 8 గంటలకు ప్రసారం కాబోతుంది.

# దుకాణ యజమానుల అందోళన

**విజయవాడ**

ఇంద్రకీలాద్రి దిగువున కనకదుర్గ నగర్ లో దుకాణ యజమానులు ఆందోళనకు దిగారు.
మూడు రోజుల్లో అద్దెలు చెల్లించాలంటూ దుకాణ యజమానులకు ఈవో భ్రమరాంబ నోటీసులు జారీ చేసారు. అందుకు దుకాణ యజమానులు నిరసనగా కుటుంబాలతో సహా ఆందోళలనకు దిగారు. దుర్గగుడి అధికారుల వైఖరికి నిరసనగా ఒక కార్మికుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మెరుగైన సౌకర్యాలు లేకపోయినా భారీగా అద్దె వసూలు చేస్తున్నారంటూ దుకాణ యజమానులు ఆరోపించారు. నెలకి లక్ష 6 వేల రూపాయల అద్దె కట్టాలని నోటీసులు ఇవ్వడం సరైంది కాదు. సమస్యలపై పాలకమండలి చైర్మన్ ను కలిసి వినతిపత్రం ఇస్తే సానుకూలంగా స్పందించారు.. కాని ఈవో మాత్రం మా మొరకూడా వినడం లేదు. దుకాణాల అద్దెకు తగ్గించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారన్నారు.

# బండి సంజయ్ కుమారుడు సస్పెన్షన్

**హైదరాబాద్,**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తనయుడు బండి సాయి భగీరథపై వివాదం మరింత వేడెక్కింది. తోటి విద్యార్థులను దూషించి కొడుతున్న రెండు వీడియోలు బయటకు రావడంతో రాజకీయ దుమారం రేగింది. వరుస వివాదాలు, కేసుల కారణంగా బండి సంజయ్ కుమారుడిని మహేంద్ర యూనివర్సిటీ సస్పెండ్ చేసింది. దీనిపై కూడా విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ వీడియోలో బండి సంజయ్ కొడుకు కావడంతో ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈనేపథ్యంలో.. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఇవాళ హై కోర్టు ను ఆశ్రయించారు. జనవరి 20 న భగీరథ్ ను మహేంద్ర యూనివర్సిటీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.. తనను ఎలాంటి వివరణ అడగకుండానే యూనివర్సిటీ సస్పెండ్ చేసిందని కోర్ట్ కు భగీరథ్ తెలిపాడు. ఇంటర్నల్ పరీక్షలు రాసేలా అనుమతి ఇవ్వాలని కోర్ట్ ను భగీరథ్ కోరాడు. అయితే.. పిటిషన్ ను విచారించిన హై కోర్ట్.. భగీరథ్ సస్పెన్షన్ పై హై కోర్టు స్టే విధించింది. పరీక్షకు రాసేందుకు అనుమతి ఇవ్వాలని మహేంద్ర యూనివర్సిటీ కు హై కోర్టు ఆదేశాలు జారీ చేసిందిమార్చ్ 9 న హై కోర్ట్ ఉత్తర్వులు జారీచేసింది. హై కోర్ట్ అదేశలతో బండి భగీరద్ పరీక్షలు రాశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు భగీరథ్ ను క్లాస్ లోకి అనుమతించాలని యూనివర్సిటీ కు హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఓ వైపు నేతల మధ్య ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో మరో వీడియో లీక్ కావడం సంచలనం సృష్టిస్తోంది. తోటి విద్యార్థి అని కనికరం లేకుండా కాళ్లతో విచక్షణారహితంగా బాధిత విద్యార్థిపై కొట్టడం విద్యార్థుపట్ల ఇదే నా గౌరవం అంటూ కమెంట్లు చేస్తున్నారు. ఎంత తప్పుచేస్తే మాత్రం కాళ్లతో కొట్టాలా? అంటూ ప్రశ్నించారు. అయితే ఆ వీడియోలో దాడికి గురైన యువకుడి వీడియోను బీజేపీ మద్దతుదారులు వైరల్ చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కొట్టిన స్టూడెంట్ తానే ఓ అమ్మాయిని ఏడిపించడంతో అది తెలసిన భగీరత్ తనని కొట్టాడని ఆ యువకుడు చెప్పుకున్నాడు. భగీరథ్ స్టూడెంట్స్ పై దాడిచేసిన రెండు వీడియోలతో అటు బీఆర్ఎస్ నేతలు, ఇటు బీజేపీ నేతలు ఒకరికొకరు కౌంటర్లు ఇచ్చుకుంటున్నారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

# హరిత హారం మొక్కలకు ప్రాజెక్టుల భూములు

**హైదరాబాద్ :**



వచ్చే తెలంగాణాకు హరిత హారం కార్యక్రమంలో నీటిపారుదల శాఖ కు చెందిన అనువైన భూములు గుర్తించి వాటిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. హరిత హారం, పల్లె ప్రగతి, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, వేసవిలో అగ్నిప్రమాదాల నివారణ, పదవతరగతి పరీక్షల నిర్వహణ, ఇళ్ల స్థలాల సేకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఎస్సీ అభివృద్ధి శాఖ కమీషనర్ యోగితా రాణా,అగ్నిమాపక శాఖ డీజీ వై.నాగిరెడ్డి, పీసీసీఎఫ్ డో్బ్రియల్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనువైన స్థలాల్లో హరిత హారం క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని, త్వరలోనే ప్రారంభం కానున్న 2023 -24 హరిత హారంలో ఆయా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల కింద ఉన్న స్థలాలను గుర్తించాలని తెలిపారు.

# నిరంతర అభివృద్ధి పంచాయితీ పురస్కార్

**లింగాలలో అవార్డ్స్ ప్రధానోత్సవం**

**నాగర్ కర్నూల్**

జిల్లాలోని లింగాల మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 11 గ్రామ పంచాయతీ లు ఎంపిక కావడం జరిగింది. అట్టి 11 గ్రామపంచాయతీలకు అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఎంపీపీ లింగమ్మ చేతుల మీదుగా అవార్డ్స్ మరియు ప్రశంస పత్రాలు. శాలువాలతో పూలదండలతో సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్ లకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి కి ఏంతో తోడుపటును అందిస్తూ కృషీ చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నటువంటి సర్పంచులకు కార్యదర్శులకు ఏప్పటికైనా గుర్తింపు ఉంటుంది . అదేవిధంగా గ్రామానికి సర్పంచి తో పాటు పంచాయతీ కార్యదర్శులకు కూడా అవార్డులు అందజేయడం జరిగింది. అంబటు పల్లీ. గ్రామపంచాయతీకి ఐదు అవార్డ్స్ . సురాపూర్ గ్రామపంచాయతీకి ఐదు అవార్డ్స్. అప్పాయిపల్లి గ్రామపంచాయతీకి నాలుగు అవార్డ్స్.వల్లభాపూర్ గ్రామపంచాయతీకి మూడు అవార్డు. ధారారం గ్రామపంచాయతీకి రెండు అవార్డ్స్. కోమాటీకుంట గ్రామపంచాయతీకి రెండు అవార్డ్స్ . రాయవరం గ్రామపంచాయతీకి రెండు సాయిన్ పేట గ్రామపంచాయతీకి ఒక అవార్డు . లింగాల గ్రామపంచాయతీకి ఒక కొత్తకుంటపల్లి గ్రామపంచాయతీకి ఒక బాకారం గ్రామ పంచాయతీకి ఒక అవార్డు . సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అందుకోవడం జరిగింది. ఇలా మా సేవలు గుర్తించినందుకు అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.తాసిల్దర్ మునిరోధిన్ మాట్లాడుతు మండలం లోని అని గ్రామ పంచాయతీ లకు అభివృద్ధి చేషి రాబోయే రోజుల్లో కూడా అని పంచాయతీ ఏనికైయే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అవార్డు రాణి గ్రామాలకు సర్పంచులకు మరి పంచాయతి కార్యదర్శులకు శాలువాలతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపర్డెంట్ టు ధర్మానాయక్. సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రెడ్డి. కి శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా కంప్యూటర్ ఆపరేటర్ ఆపరేటర్లు మల్లేష్ నవీన్ రమేష్ వారికి శాలువాలతో సత్కరించారు . అనంతరం ఎంపీపీ, ఎంపీడీవో , తహసిల్దార్ కు సర్పంచులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవార్డ్స్ అందుకున్న సర్పంచులు రవిశంకర్ రవిశంకర్. లక్ష్మమ్మ. నీలవేణి. స్వామి. కవిత. బచన్న. సునీత. లక్ష్మణ్. కోనేటి తిరుపతయ్య. పర్వతాలు. పద్మ.హనుమంతు నాయక్ పంచాయితీ కార్యదర్శి లు. వెంకటేష్. లక్ష్మీ.వెంకటేశ్వర్లు. సత్యనారాయణ . ప్రమీల. సైదుబాబు.చంద్రయ్య. రాజేష్ రెడ్డి. బాలస్వామి. ప్రేమ్. భానుచందర్. తదితరులకుశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ,ఎంపీడీవో గీతాంజలి. తహసిల్దార్ మునిరోధిన్. సూపర్డెంట్ ధర్మనాయక్. సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ రెడ్డి. జూనియర్ అసిస్టెంట్ . మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడిని కొట్టి చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలి

**శ్రీశైలం**

కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో అమ్మవారి జాతర సందర్భంగా దళిత యువకుడు నడిపల్లి రామును హత్య చేసి, చంపిన అగ్రకుల హంతకులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐ.ఎఫ్.టి.యు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు. వై ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా తొండంగి గ్రామానికి చెందిన నడిపల్లి రాము సోమవారం రోజు తన అమ్మమ్మ గారి ఊరైన శృంగవక్షం గ్రామానికి అమ్మవారి తిరునాళ్లకు వచ్చాడు. జాతరలో కాపు కులానికి చెందిన అగ్రకుల పెత్తందారులు రాముని కింద పడేసి తీవ్రంగా గాయపరచడమే కాకుండ, బీరు బాటిల్ తో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనది ఈ ఊరు కాదని విడిచిపెట్టండని బతిమలాడిన కొట్టి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముని కొ ట్టి చంపిన అగ్రకుల హంతకులు అనంతరం శృంగ వృక్షం దళిత వాడ లోకి ప్రవేశించి దాడి చేయడం, అగ్రకుల దుర హంకారులు దళితవాడపై దాడి చేస్తున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. నిజానికి డిగ్రీ చదువుకున్న వాలీబాల్ క్రీడాకారుడుగా కొనసాగుతున్న రాము పోలీస్ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తున్నాడని అలాంటి ఎంతో భవిష్యత్ ఉన్న దళితయుకుడి జీవితాన్ని కులొన్మాద హంతకులు నాశనం చేశారని, దళిత యువకుడి ని హత్య చేసిన హంతకుల్లో ప్రధాన నిందితుడైన గంగాధర్ ను తప్పించడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని, మంత్రి దాడిశెట్టి రాజా హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందువలన సామాజిక న్యాయం కోసం మా ప్రభుత్వ ఉందని చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దళిత యువకుడి ని హత్య చేసి, దళితవాడ పై దాడి చేసిన అగ్రకుల హంతకులను తక్షణమే అరెస్ట్ చేసి దళితులకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓట్ల కోసమే జగన్ అసెంబ్లీ తీర్మానాలు

**ఎమ్మిగనూరు**

రాబోయే ఎన్నికల్లో.. ఓట్లు దండుకొని మరోసారి మోసం చేయడానికి బోయ వాల్మీకులకు ఎస్టీ గుర్తింపు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వంటి అంశాలను తెరపైకి తెచ్చి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల జిమ్మిక్కులని టిడిపి నేతలు పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు ×గౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి. గారి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో కోట్ల క్యాంపు కార్యాలయము నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ చావు దెబ్బ తినడంతో.. వాల్మీకులను, దళిత క్రైస్తవులను వశం చేసుకోవాలన్న తాపత్రయంతో టిడిపి హాయంలోనే వాల్మీకుల రిజర్వేషన్ కోసం ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ నివేదికను అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. ఈ అంశంపై జగన్ సర్కారు నాలుగేళ్లు కాలయాపన చేసి ఎన్నికలకు ఏడాది ముందు ఓట్ల కోసం హై డ్రామా మొదలుపెట్టిందన్నారు. దళిత క్రైస్తవుల ఎస్సి హోదా సమస్య కేంద్రం పరిధిలో ఉందని, సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్నప్పటికీ దళిత క్రైస్తవులను మభ్య పెట్టేందుకే అసెంబ్లీ తీర్మానం చేయడం ముమ్మాటికి దగా చేయడమేనన్నారు. గతంలో కూడా శాసనమండలిని రద్దు కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి, మహిళల రక్షణ కోసం దిశా చట్టాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన అమలు జరిగింది మాత్రం శూన్యమని ఎద్దేవ చేశారు. ఏ అంశమైనా అసెంబ్లీ తీర్మానాలకు పరిమితం కాకుండా కేంద్రం మెడలు వంచి పార్లమెంట్లో చట్టబద్ధతకు కృషి చేస్తేనే ఫలితం ఉంటుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యమని మూడున్నర దశాబ్దాలకు పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుభవిస్తున్న రిజర్వేషన్లను 34 శాతం నుండి 24% వరకు కుదించడం తో...16800 మంది బీసీలను స్థానిక సంస్థల రిజర్వేషన్లకు దూరం చేసిన ఘనత జగన్ దినన్నారు.56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు హడావుడి చేయడం తప్పితే ఒక్క బీసీకి రూపాయి రుణము ఇచ్చారా అని ప్రశ్నించారు.

# అబిడ్స్ లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్**

హైదరాబాద్ అబిడ్స్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదం ఓ సెక్యూరిటీ గార్డు సజీవ దహనం అయ్యాడు. అలాగే ఏడు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అబిడ్స్ లోని బొగ్గుల కుంట కామినేని ఆస్పత్రి పక్కనే ఉన్న ఓ కారు మెకానిక్ షెడ్ లో ఒక్కసారిగా మంటలు చెరేగాయి. అగ్నికీలాలు ఎక్కువై షెడ్ మొత్తాన్ని ఆక్రమించాయి. భారీ శబ్దంతో పేలుడు సంభవించగా.. స్థానికులంతా పరుగు పరుగున వచ్చారు. వెంటనే పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఆలోపే మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే హుటాహుటిన రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఏడు కార్లు పూర్తిగా కాలిపోయాయని.. అలాగే కారులో నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డు సంతోష్ కూడా సజీవ దహనం అయ్యాడని వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. హైదరాబాద్ లో వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 16వ తేదీ రోజే సికింద్రాబాద్ లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ లో మంటలు చెలరేగి ఆరుగురు చనిపోగా.. 18వ తేదీ రోజు రాజేంద్రనగర్ శాస్త్రీపురంలో మరో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న తుక్కు గోదాంలో ప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తుల మంటలు చెలరేగాయి. ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతో.. స్థానికులంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గోదాంలో అధిక మొత్తంలో ప్లాస్టిక్ వస్తువులు ఉండడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపిస్తున్నాయి. దట్టమైన పొగ వస్తుండడంతో.. అక్కడి ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రమాదం జరిగినట్లు గుర్తించిన వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది.. రెండు అగ్నిమాపక యంత్రాలతో మంటలు ఆర్పుతున్నారు. ప్రమాదంలో తుక్కు కోసం వినియోగించే రెండు డీసీఎం వాహనాలు దగ్ధం అయ్యాయి. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ యే కారణం అని ప్రాథమికంగా భావిస్తున్నారు.సికింద్రాబాద్ పరిధిలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ప్రజల్లో ఆందోళనకు కారణమవుతున్నాయి. గురువారం స్వప్నలోక్ షాపింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించడంతో అసలు అగ్ని ప్రమాదాలకు కారణాలపై చర్చ సాగుతోంది. అగ్నిప్రమాదాలు జరిగిన అన్ని చోట్లా అక్రమ గోదాములే ప్రధాన కారణంగా తెలుస్తోంది. జనవరిలో డెక్కన్ మాల్లో భారీ అగ్ని ప్రమాదం తర్వాత హడావుడి చేసిన ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టారు. డెక్కన్ మాల్ ఘటన తర్వాత అగ్ని ప్రమాదాల నివారణకు ఓ కమిటీని ఏర్పాటు చేసిన అధికారులు.. రెండు సమావేశాలు నిర్వహించి ఆ తర్వాత ఆ సంగతి మర్చిపోయారు. స్థానికంగా కొందరు కిందిస్థాయి అధికారులకు ఆమ్యామ్యాలు అందుతుండటంతో ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రమాదం జరిగాక హడావుడి చేయడం కన్నా.. ముందే అప్రమత్తమైతే ప్రాణాలతో పాటు ఆస్తినష్టం జరగకుండా కాపాడుకునే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# పెరగనున్న కేంద్ర ఉద్యోగుల జీతాలు

**న్యూఢిల్లీ**

కేంద్ర ఉద్యోగులు, పింఛనుదార్లు చాలా కాలంగా ఎదురు చూస్తున్న శుభవార్తను కేంద్ర ప్రభుత్వం చెప్పింది. కరవు భత్యం లేదా డియర్‌నెస్ అలవెన్స్‌ను 4 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 38 శాతం కరవు భత్యం అందుతోంది. తాజా 4 శాతం పెంపుతో కలిపి అది 42 శాతానికి చేరుతుంది. దీనికి అనుగుణంగా ఉద్యోగుల స్థూల, నిరక వేతనం కూడా పెరుగుతుంది. దీంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అందించే పింఛను మొత్తం కూడా పెరుగుతుంది. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కోటి మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు కరవు భత్యాన్ని సవరిస్తుంది. మొదటి పెంపు జనవరిలో, రెండో పెంపు జులైలో ఉంటుంది. తద్వారా, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ద్రవ్యోల్బణం నుంచి ఉపశమనం లభిస్తుంది.డీఏ పెంపునకు ఒక ప్రామాణిక పద్ధతి ఉంది. ప్రతి నెలా లేబర్ బ్యూరో విడుదల చేసే “కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ ఆధారంగా డీఏను లెక్కిస్తారు. కార్మిక శాఖకు చెందిన అనుబంధ విభాగమే ఈ లేబర్ బ్యూరో. 2022 డిసెంబర్ నెలకు సంబంధించిన సీపీఐ ఐడబ్ల్యూ 2023 జనవరి 31న విడుదల అయ్యింది. దీని ప్రకారం డియర్‌నెస్ అలవెన్స్ 4.23 శాతం మేర పెరగాల్సి ఉంటుంది. ఆనవాయితీ ప్రకారం, పాయింట్ తర్వాత ఉన్న నంబర్లను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. అందువల్ల, పాయింట్ తర్వాత ఉన్న 23 నంబర్‌ను వదిలేసి, డీఏను నికరంగా 4 శాతం పెంచింది. 7వ వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా నిర్ణయించిన ఫార్ములా ఆధారంగా ఈ పెంపుదల జరిగింది. కేంద్ర ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ (ఆం), పెన్షనర్ల డియర్‌నెస్ రిలీఫ్ (ఆఖీ) పెంపు నిర్ణయం జనవరి 1, 2023 నుంచి వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో 47.58 లక్షల మంది ఉద్యోగులు, 69.76 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ. 12,815.60 కోట్ల భారం పడుతుంది. డియర్‌నెస్ అలవెన్స్ పెంపుతో కేంద్ర ఉద్యోగుల జీతాలు పెరుగుతాయి. ఉదాహరణకు... ఒక కేంద్ర ఉద్యోగి మూల వేతనం రూ. 25,500 అనుకుందాం. 38 శాతం డీఏ ప్రకారం ఇప్పుడు రూ. 9,690 అందుతోంది. డీఏ 42 శాతంగా మారితే డియర్‌నెస్ అలవెన్స్ రూ. 10,710 కి పెరుగుతుంది. అంటే ప్రతి నెలా జీతం రూ.1,020 పెరుగుతుంది.

# అంధులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**హైదరాబాద్ :**

అంధులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఢిల్లీ ఫౌండర్ సెక్రటరీ జనరల్ డాక్టర్ జవహర్ లాల్ కౌల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎల్బి నగర్ చింతలకుంట చెక్ పోస్ట్ జహంగీర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్(డిడబ్ల్యూఎబి) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కౌల్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్(డిడబ్ల్యూఎబి) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలిండియా కాన్ఫడరేషన్ ఆఫ్ బ్లైండ్(ఏఐసీబి) కార్యదర్శి పొన్నగోటి చొక్కారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవులను శాలువాలు, పూల మాలలు మెమోంటోలతో కౌల్ ఘనంగా సన్మానించారు. అనంతరం కౌల్ మాట్లాడుతూ గత 56 ఏళ్లుగా అంధుల అభ్యున్నతికి తమ సంస్థ ద్వారా ఉపకార వేతనాలు, పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.300 వందలతో ప్రారంభం అయి రూ.400 కోట్లు పంపిణీ దేశవ్యాప్తంగా చేశామన్నారు. వర్క్ షాప్ లు నిర్వహించుకునేందుకు అంధుల భవనానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. యూపీ ప్రతాప్ ఘాట్ లో గత మూడేళ్లుగా 160 మంది అంధులకు రూ.15 వేలు అందజేసి వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చామన్నారు. నల్లగొండ జిల్లాలో వరుసగా కమ్యూనిటి బేస్ రెహబిలేషన్ నిర్వహించామని అన్నారు. చొక్కారవు మాట్లాడుతూ తమ సంస్థచే నిర్వహించబడుతున్న నల్లగొండ అంధుల పాఠశాల సుమారు 500 మంది విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసిస్తున్నారని తెలిపారు. సుమారు 100 పైగా ఉద్యోగాలలో స్థిరపడ్డారని చెప్పారు. హైదరాబాదులో




ఇంతవరకు తాత్కాలిక కార్యాలయమే ఉండేదని నేడు పూర్తిస్థాయి కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. అంధులకు ఇబ్బంది కరంగా ఉన్న జివొ.27ను వెంటనే రద్దు చేయాలన్నారు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టి చురుకు పాత్ర పోషిస్తున్నందున కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బ్లైండ్ లకు ఒకే భాష ఉండేలా కృషి చేయాలని అన్నారు. త్రిభాష సూత్రం అమలు చేయాలన్నారు. లేదా గతంలో మాదిరిగా 6 నుంచి 10 వరకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అంధుల కోసం అన్ని ప్రత్యేక పాఠశాలలను ఒకే గొడుగు కిందకు సంక్షేమ శాఖ లేదా విద్యా శాఖ కిందకు తీసుకురావాలన్నారు. తెలంగాణలోని 4 అంధ పాఠశాలలకు బోధనా మాధ్యమం అంటే తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియం వరకు ఇంగ్లీష్‌గా మార్చాలన్నారు. మొత్తం 3 భాషల్లో అంటే స్థానిక భాష, ఇంగ్లీష్, హిందీలో చదువుకోవడానికి అనుమతించడం ద్వారా దేశంలో రాష్ట్రంలోనైనా పని చేయగలిగే అవకాశం ఉంటుందన్నారు. కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 28 జూలై 1944న జన్మించిన కౌల్ ఆయన చిన్న వయసులోనే మశూచి కారణంగా కంటి చూపును కోల్పోయారన్నారు. అమృత్‌సర్ అంధుల కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి విద్యారంగంలో అగ్రశ్రేణి విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్నాడని తెలిపారు. 1967లో పంజాబ్ యూనివర్శిటీ నుంచి సంస్కృతంలో బీఏ చేశారన్నారు. మే 1967లో లండన్ నుండి వచ్చిన రిటైర్డ్ ప్రొఫెసర్ మదన్‌లాల్ ఖండైవాల్ సహాయంతో ఢిల్లీలో అంధుల కోసం శిక్షణ, పునరావాస సొసైటీని స్థాపించారని తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని 1987లో 'ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ది ఖైద్'ని స్థాపించారన్నారు. దేశంలోనే అతిపెద్ద 'బ్రెయిలీ ప్రెస్'ని స్థాపించి కౌల్ ను భారత ప్రభుత్వం ఈ బ్రెయిలీ ప్రెస్‌ని రెండుసార్లు ఉత్తమ బ్రెయిలీ ప్రెస్‌గా ప్రకటించిందని తెలిపారు. 2014లో భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, డ్వాబ్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి విజయ్ కుమార్, డ్వాబ్ ప్రెసిడెంట్ కొల్లు వెంకటసుబ్బయ్య, ఆల్ ఇండియా రేడియో దక్షిణామూర్తి, అంజయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అన్నదానం చేసిన బాబు రావు, బ్యాగులు పంపిణీ చేసిన సాయి ప్రసాద్ రెడ్డి లకు చొక్కారావు కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్ రాజీనామా చేయాల్సిందే

**హైదరాబాద్**

నిరుద్యోగ మహాధర్నాకు భారీ ఎత్తున తరలివచ్చిన యువ కిశోరాలకు ఉద్యమ అభినందనలుని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు.
కేసీఆర్.... ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న ధర్నా సాక్షిగా చెబుతున్నా... సిట్ అధికారులు నాలుగో తరగతి ఉద్యోగులనే ఎందుకు విచారిస్తోంది. ఉన్నతాధికారులను ఎందుకు విచారించడం లేదు ? ? టీఎస్పీఎస్సీ తాళాలున్న టీఎస్పీఎస్సీ సెక్రటరీ వద్దకు ఇప్పటి వరకైనా సిట్ ఎందుకు వెళ్లలేదు? ఎందుకు ప్రశ్నించలేదు ? టీఎస్పీఎస్సీ ఛైర్మన్ ను ఇంతవరకు సిట్ అధికారులు ఎందుకు విచారించలేదు? నోటీసులు ఎందుకు ఇవ్వలేదు. అందుకే మాకు సిట్ పై నమ్మకం లేదని అన్నారు.
ఇద్దరు తప్పిదాలవల్లే లీకేజీ జరిగిందన్నడు కేటీఆర్. ఇన్వెస్టిగేషన్ పూర్తికాకముందే ఇద్దరే దోషులని ఎట్లా ప్రకటిస్తవ్? ఇప్పటి వరకు 13 మందిని అరెస్ట్ చేసి 80 మందికి నోటీసులిచ్చింది. సిట్ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే... అక్కడున్న సీసీ పుటేజీని ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? ఇవేవీ చేయకుండా ఇద్దరిని మాత్రమే ముద్దాయిలుగా ఇతరులను శుద్ధపూసలుగా ప్రకటించాలని చూస్తున్నరని అన్నారు.
సిట్ వద్దు.... సిట్టింగ్ జడ్జితో విచారణే ముద్దు అన్నదే బీజేపీ నినాదం. పేపర్ లీకేజీతో నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష పరిహారం ఇవ్వాల్సిందే. లేనిపక్షంలో 2018లో డిసెంబర్ 9న కేటీఆర్ ప్రకటించినట్లుగా... నిరుద్యోగులకు 2019 జనవరి నుండి నేటి వరకు అంటే 1.19 లక్షల నిరుద్యోగ భృతి ఇవ్వాలని అయన అన్నారు.
కేటీఆర్ నిజాయితీపరుడైతే... దేశంలో తొలి రైలు ప్రమాదం జరిగితే దానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేసిన తొలి రైల్వే మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రీని స్ఫూర్తిగా తీసుకుని కేటీఆర్ రాజీనామా చేయాల్సిందే. కేసీఆర్ ఈ మధ్య కాంగ్రెస్ ను బాగా పొగుడుతున్నడు.. ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అంటున్నడు.
కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే... కాంగ్రెస్ తో కలిసి మీ బీఆర్ఎస్ ఎంపీలంతా రాజీనామా చేసి సంఘీభావం తెలిపాలి. మాట్లాడితే రాజీనామా చేసిన కేసీఆర్ కు చేతనైతే 9 మంది ఎంపీలతో రాజీనామా చేయించి ప్రజాక్షేత్రంలోకి రా... తేల్చుకుందాంమని అన్నారు.

# తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదు

**హైదరాబాద్**

తెలంగాణ వచ్చాక కూడా నిరుద్యోగులు ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఎందుకొచ్చిందని మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదు...కేసీఆర్ నమ్మి అధికారం అప్పగిస్తే... తెలంగాణ రాజ్యం... నేను రాజు అన అనుకుంటే ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నాడు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో దోచుకుని అప్పుల పాల్జేయడమే కాకుండా నిరుద్యోగుల పొట్ట కొట్టిన కేసీఆర్ అని అన్నారు.
ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో పేపర్ లీకేజీతో నిరుద్యోగులు బాధపడుతుంటే బిడ్డను కాపాడుకునేందుకు ఢిల్లీకి పోతున్న కేసీఆర్ కేబినెట్ కు సిగ్గు లేదు. కేసీఆర్ భయస్తుడు... ప్రజలు అడ్డుకుని నిలదీస్తారని సెక్యూరిటీని పెట్టుకున్నడు. మునుగోడులో నైతిక విజయం బీజేపీదే... అమిత్ షా అడుగుపెడితే భయంతో వణికిపోయి పైసలు వెదజల్లి అక్రమంగా గెలిచిన కేసీఆర్. తెలంగాణ ఉద్యమంలో లేని కోన్ కిస్కా రేవంత్ రెడ్డి అప్పులపాలైన తెలంగాణను ఎట్లా కాపాడతాడు.. రేవంత్ రెడ్డి చంద్రబాబు డైరెక్షన్ లో పనిచేస్తున్నడు.
అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ను బీజేపీ కార్యకర్తలు బుద్ది చెప్పడం ఖాయం...మనమంతా యుద్దానికి సిద్ధం కావాలని అన్నారు.

# ఒకరు లిక్కర్ క్వీన్..ఇంకోకరు లీకేజీ కింగ్

**హైదరాబాద్**

కేసీఆర్ పాలనలో 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్ నాశనమైంది. ఇగ ఉద్యోగాలొస్తాయనే ఆశ పెట్టుకోవద్దు... మేమున్నాం...మీరేం భయపడకండి. బీజేపీ అధికారంలోకి రాగానే..... ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. యూపీఎస్సీ తరహాలో ఏటా జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తాం. డీఎస్సీ-2008 బాధితుల సమస్యలను పరిష్కరిస్తాం" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. బీజేపీ ఈరోజు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నా ముగింపు సందర్భంగా బండి సంజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి "తెలంగాణ ఉద్యమకారులారా.... ఇంకెన్నాళ్లీ మౌనం? ఏమైంది ఆనాటి ఉద్యమ స్ఫూర్తి? కేసీఆర్ కేసులు పెడతారని భయపడుతున్నారా? 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాల నాశనమవుతున్నా స్పందించరా?. రండి మీకు అండగా మేమున్నాం. మీకు బాధవస్తే మా భుజాన వేసుకుంటాం... నిరుద్యోగుల తరపున రొడ్డెక్కి కొట్లాడదాం.. గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం రండి"అంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ నిరుద్యోగ మహాధర్నాకు విచ్చేసిన నిరుద్యోగులకు, విద్యార్థి జేఏసీ నాయకులకు, డీఎస్సీ-2008 బాధితులకు, పార్టీ కార్యకర్తలకు అభినందనలు. 30 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన కొట్లాడిన బీజేవైఎం నాయకులను జైళ్లో వేశారు. అక్కడ ఇష్టానుసారం వేధిస్తున్నారు.. జైళ్ల డీజీ ఖబడ్దార్....వచ్చేది మా ప్రభుత్వమే.. నీకు చిప్పకూడు తిన్పిస్తాం.. సిగ్గుండాలే... ప్రభుత్వ ఉద్యోగిగా జీతం తీసుకుంటూ... ధర్మం కోసం, నిరుద్యోగుల పక్షాన జైలుకొచ్చిన వాళ్లను వేధిస్తారా? బూతులు తిట్టిస్తారా? రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని బెదిరిస్తారా? ఇది న్యాయమేనా అని మీ కుటుంబ సభ్యులను అడగండి. ఉస్మానియా వర్సిటీ వెళ్లి చూస్తే ఎంత దారుణ పరిస్థితులున్నాయో తెలుసుకోండి.. 30 లక్షల మంది నిరుద్యోగులు చస్తుంటే కనీసం పట్టించుకోని కేసీఆర్.... రాహుల్ గాంధీ కోసం బ్లాక్ డే అంటావా? బీఆర్ఎస్ నిద్ర మత్తులో ఉంది... ఇక ఆ పార్టీ లేవదు. ఉస్మానియా విద్యార్థులారా.... తెలంగాణ తరహాలో మరో పోరాటానికి సిద్ధం కండి... మేం మీ వద్దకు వస్తాం... పోలీసు వలయాలను చేధించుకుని మీ తరపున పోరాడతాం. సబ్బండ వర్గాలు చేసిన తెలంగాణలో రాళ్లు మోసినోళ్లు దొంగలయ్యారు... రాళ్లు విసిరినోళ్లు రాజులాయే. పాస్ పోర్ట్ బ్రోకర్ పాలనలో ఒకరు లిక్కర్ క్వీన్... ఇంకోకరు లీకేజీ కింగ్. నిరుద్యోగులు డబ్బుల్లేక మధ్యాహ్నం లంచ్ చేయరు... అన్నీ కలిపి సాయంత్రం 4 గంటలకు భోజనం చేస్తున్నారు. వయసు మీదపడ్డా ఉద్యోగాలు రాక గడ్డాలు పెంచుకుంటూ చదువుకుంటున్నారు. కుటుంబాలకు భారమైనరని అన్నారు.



కేసీఆర్ ప్రభుత్వంపై ఆశ పెట్టుకోవద్దు... ఉద్యోగాలివ్వడు... నిరుద్యోగులను మోసం చేసేందుకు నోటిఫికేషన్లు ఇస్తారు.. లీకేజీలతో జాప్యం చేస్తూనే ఉంటారు. ప్రశ్నించిన మాకు నోటీసులిస్తున్నారు. మరి కేటీఆర్ కు ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదు? ఇద్దరికే లీకేజీ సంబంధం ఉందని చెబితే.. ఇప్పటికే 13 మందిని అరెస్ట్ చేశారు... ఏ హోదాతో కేసీఆర్ కొడుకు చెప్పారో నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదు? సిట్ కు ఆ ధైర్యం లేదా? అనేక కేసుల్లో వేసిన సిట్ నివేదికలేమయ్యాయి. నయీం డైరీ ఆస్తులెటు పోయినయ్... ఆయన భూములను ఆక్రమించుకున్నదెవరు? డ్రగ్స్, మియాపూర్ భూముల కేసులేమైనయ్... ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మహత్య కేసు ఏమైంది? లీకేజీకి సహకరించిన వారిపై విచారణ జరపాలి. కేసీఆర్ కొడుకు పాత్ర ఉంది. ఆయనకూ నోటీసులివ్వాల్సిందే. లీకేజీకి ఇద్దరు, ముగ్గురికే పరిమితం కాలేదు.. టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యులను ఎందుకు తొలగించడం లేదు? తొలగిస్తే వాళ్లు బయటకొచ్చి వాస్తవాలు బయటపెడతారనే భయంతోనే వారిపై చర్యల్లేవు. 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేసిన లీకేజీపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదు? తప్పు చేయకపోతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి భయమెందుకు?ఆస్తులమ్ముకుని, అప్పు చేసి, తాళిబొట్టు కుదవపెట్టుకుని కోచింగ్ తీసుకున్న నిరుద్యోగులు లీకేజీతో నష్టపోయారు. వాళ్లకు రూ.లక్ష పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు?ఏ శాఖలో తప్పులు జరిగినా కేసీఆర్ కొడుకే స్పందిస్తున్నాడు? ఆయన షాడో సీఎం. లీకేజీ అయితే మాత్రం నాకే సంబంధం లేదంటున్నడు... తప్పు చేయకపోయినా మంత్రులను బయటకు పంపిన కేసీఆర్ కొడుకు తప్పు చేస్తే ఎందకు బర్తరఫ్ చేయడు? దొంగ సారా దందా చేసి దొరికన బిడ్డను, లీకు వీరుడు కొడుకును కాపాడుకునేందుకు యత్నిస్తున్న కేసీఆర్ నిరుద్యోగులను ఎందుకు పట్టించుకోవడం లేదు? సీఎం నిర్వాకంవల్ల నిరుద్యోగులు బతుకులు బర్బాద్ అయ్యాయి. నిరుద్యోగులారా మీరేం భయపడకండి. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే... రాగానే డీఎస్సీ-2008 బాధితుల సమస్యను పరిష్కరిస్తాం... 30 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డెక్కి కాషాయ జెండా పట్టుకుని గండ్రించే సమయం ఆసన్నమైంది. కేసీఆర్ ను తరిమికొట్టి గొల్ల కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం.బీజేపీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం... యూపీఎస్సీ తరహాలో ఏటా జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తాం. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల్లన్నీ తప్పిదాల్లేకుండా సక్రమంగా నిర్వహిస్తోంది. మరి కేసీఆర్ కు ఎందుకు చేతకావడం లేదు?
పరీక్షల్లో స్కాం... లిక్కర్ లో స్కాం... ధరణిలో స్కాం... ఇరిగేషన్ టెండర్లలో స్కాంలే... కేసీఆర్ పాలన అంతా స్కాముల మయమేనని ఆరో?పించారు.
నిరుద్యోగులారా...దేనికోసం తెలంగాణ సాధించుకున్నం? ఉద్యమకారులంతా యాడ పోయారు? ఇంకెన్నాళ్లు భరిస్తారు? ఉద్యోగుల, నిరుద్యోగుల, రైతుల భవిష్యత్ నాశనమైతుంటే ఇంకా చూస్తూ ఊరుకుంటారా? దేనికోసం భయపడుతున్నారు? వందేళ్లు బతకాలనే ఆశతోనా? ఉస్మానియా వర్శిటీలో జై తెలంగాణ నినాదంతో చేసిన ఉద్యమాలను, కాకతీయ వర్శిటీలో జరిగిన లాఠీ ఛార్జ్ లను గుర్తు చేసుకోండి... దొంగ దీక్షలతో మోసం చేసిన కేసీఆర్ అసలు స్వరూపాన్ని గుర్తు చేసుకోండి.
30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాల కంటే మించిన దేముంది? అందుకే బీజేపీ పోరాడుతోంది. కేసీఆర్ కొడుకు రాజీనామా చేసేంత వరకు పోరాడదాం... సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపే వరకు, నిరుద్యోగులకు రూ.లక్ష పరిహారం ఇచ్చేదాకా పోరాడదాం.
సీహెచ్ విఠల్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అన్ని జిల్లాల్లో తిరుగుతుంది. వచ్చే నెల 2 నుండి 6 వరకు అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తాం. ఆ తరువాత రాజధాని నడిబొడ్డున నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తాం... అవసరమైతే సర్కార్ కు సెగ తగిలేందుకు రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తామని అన్నారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ దొందు దొందే. రాజకీయాల కోసం స్వార్ధ బుద్దితో ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వాళ్లకు బుద్ది చెప్పండి. నిరుద్యోగుల కోసం పోరాడుతున్న బీజేపీని ఆదరించండి. మీకోసం బీజేపీ నాయకులను, కార్యకర్తలను, మహిళా నేతలను జైలుకు పంపుతున్నారు. కేసులు పెడుతున్నారు. బెదిరిస్తున్నారు. అయినా భయపడేది లేదు.కేసీఆర్ కొడుకు రాజీనామా చేసేదాకా, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపే వరకు, నిరుద్యోగులకు రూ. లక్ష పరిహారం ఇచ్చేదాకా పోరాడతామని అన్నారు.
తెలంగాణ ఉద్యమకారులారా... ప్రజలారా... కేసీఆర్ సర్కార్ ను తెలంగాణ పొలిమేరల్లో తరిమి తరిమికొట్టేందుకు బీజేపీ చేస్తున్న పోరాటానికి మద్దతు పలకాలని కోరుతున్నా... మీకు ఏ బాధ వచ్చినా బీజేపీ భుజస్కందాలపై వేసుకుని కొట్లాడతామని అన్నారు.

## రాహుల్ పై అనర్హత వేటువేయడం అప్రజాస్వామికం



**నిర్మల్:**

రాహుల్ గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటువేయడాన్ని అటవీ పర్యావరణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అప్రజాస్వామి కమని ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని అన్నారు. కోర్టు తీర్పు ఇచ్చిన 24 గంటల లోపే ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దారుణమన్నారు. నిర్మల్ నియోజకవర్గం సోన్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రశ్నించే గొంతు నొక్కేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందని వెల్లడించారు. ఇవాళ రాహుల్ గాంధీ రేపు మరొకరిని ఇలానే చేస్తుందని, ఇలాంటి అమానుష చర్యలను పార్టీలకు అతీతంగా మనమందరం దీన్ని ఖండించాలని అన్నారు. ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసేందుకు మేం సిద్ధమని అన్నారు.

# సీఎం అంటే క్రిమినల్ మినిస్టర్

**హైదరాబాద్**

బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీఎం అంటే క్రిమినల్ మినిస్టర్ అంటూ వ్యాఖ్యానించారు. ఇల్లీగల్ దందా చేసేది కేసీఆర్ ప్రభుత్వమే అంటూ ధ్వజమెత్తారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారం కేసీఆర్ ప్రభుత్వంలో కొన్నేళ్లుగా జరుగుతున్న వ్యాపారం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నేరుగా చైర్మన్ రూమ్?కి వెళ్లి పేపర్ లీక్ చేయొచ్చా? అంటూ విజయశాంతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఈ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వం సిట్ వేసింది. మరోవైపు ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో నిందితుల్ని అరెస్ట్ చేసి



రిమాండ్‌కు తరలించారు. అలాగే నిందితుల్ని పోలీసులు కస్టడీకి తీసుకుని కూడా విచారిస్తున్నారు. ఇంకోవైపు ఈ కేసులో ఆధారాలు ఇవ్వాలంటూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు సిట్ నోటీసులు అందజేసింది. మరోవైపు విద్యార్థి సంఘాలు కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు.

ప్రజా తపన prajathapana.com

# మాస్ మహారాజా రవితేజ, 'రావణాసుర' థియేట్రికల్ ట్రైలర్ మార్చి 28న విడుదల



మాస్ మహారాజా రవితేజ- సుధీర్ వర్మల మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'రావణాసుర' భారీ అంచనాలతో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు థియేట్రికల్ ట్రైలర్‌కి సమయం ఆసన్నమైంది.

మైండ్ బ్లోయింగ్ పోస్టర్ ద్వారా రావణాసుర థియేట్రికల్ ట్రైలర్‌ను మార్చి 28న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఈరోజు అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో రవితేజ ఫెరోషియస్ గా కనిపిస్తున్నారు. చేతులు పైకెత్తి ఒక చేతిలో తుపాకీతో ఇంటెన్స్ గా కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో న్యాయ దేవత నీడ, కోర్టు గది తగలబడిపోవడం చూడవచ్చు. రావణాసురు ట్రైలర్‌లో కొన్ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో హైలీ ఇంటెన్స్ ఉంటుందనే అభిప్రాయాన్ని ఈ పోస్టర్ కలిగిస్తోంది.

ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా యూనిక్ కథను అందించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్ టీ టీమ్‌వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్.ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్ గా ప్రపంచ వ్యాప్తంగా రావణాసుర గ్రాండ్ రిలీజ్ కానుంది.


తారాగణం: రవితేజ, సుశాంత్, అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నాగర్కర్, పూజిత పొన్నాడ, రావు రమేష్, మురళీ శర్మ, సంపత్ రాజ్, నితిన్ మెహతా (అఖండ ఫేమ్), సత్య, జయ ప్రకాష్ తదితరులు.

# సుప్రీమ్‌హీరో సాయిధరమ్ తేజ్ విరూపాక్ష నుంచి లిరికల్ సాంగ్ విడుదల



సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష. సంయుక్తమీనన్ కథానాయిక. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి.సమర్పణలో ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు. ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా ఇటీవల విడుదల చేసిన టీజర్ అందరిలోనూ ఆసక్తిని, ఉత్కంఠను కలిగించింది. తాజాగా ఈ చిత్రం నుంచి నచ్చావులే.. నచ్చావులే అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేసింది చిత్రబృందం. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు సమకూర్చిన ఈ సాంగ్‌కు కృష్ణకాంత్ సాహిత్యం సమాకూర్చగా, కార్తీక్ ఆలపించారు. 1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలో ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపడానికి కథానాయకుడు సాయిధరమ్‌తేజ్ ఏం చేశారనేది అసలు కథ అని టీజర్ చూస్తే అర్థమవుతుంది. అయితే చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా థ్రిల్లింగ్‌గా వుంటుందని చెబుతుంది చిత్రబృందం. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, నేపథ్య సంగీతం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయని అంటున్నారు. ఈ చిత్రానికి జీనియస్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించడం విశేషం.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950